నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల
ఆదివారం 16 ఫిబ్రవరి 2025 13 పేజీలు



# అర్హత లేని వైద్యం..
# అధికారుల పర్యవేక్షణ శూన్యం




- జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో పెషెంట్ కేర్‌లు కూడా వైద్యులే
- గాయాలకు కుట్లు వేయడం, పట్టీలు మార్చడం అన్ని వారి పనే





సూర్య జగిత్యాల

జగిత్యాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో అర్హత లేని వారు కూడా వైద్యం చేస్తున్నారు. రోడ్డు ప్రమాదాలు, ప్రమాదవశాత్తు తగిలిన గాయాలు, దాడుల్లో గాయపడిన వారు చికిత్స నిమిత్తం ఆసుపత్రికి వస్తే ఉదయం వేళల్లో వైద్యులు అందుబాటులో ఉండే సమయం మినహాయిస్తే మిగతా సమయాల్లో పెషెంట్ కేర్‌లే వైద్యం చేస్తున్నారని ఆరోపణలున్నాయి. అయితే గాయాలపాలైన రోగులు ఇదేమి గమనించక తమకు వైద్యం చేస్తున్నది అర్హత గల వైద్యులే అనుకుంటున్నారు. వీరు విద్యార్హతలతో సంబంధం లేకుండా ఓ సెక్యూరిటీ ఏజెన్సీ ద్వారా రోగుల సేవల కోసం నియమించబడిన వారని చాలా మందికి తెలియదు. మరోవైపు రోగులకు వైద్యం చేయవలసిన నర్సులు, వైద్య సిబ్బంది విధుల్లో "రెస్ట్" తీసుకుంటున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

2లో

## కెసిఆర్‌కి పట్టిన గతే
# రేవంత్ రెడ్డికి పడుతుంది

- ప్రధాని మోదీ కులం గురించి మాట్లాడే స్థాయి రేవంత్ రెడ్డికిఎక్కడిది..?
- ప్రజల విశ్వాసాన్ని కోల్పోయి రేవంత్ రెడ్డి ఫ్రస్టేషన్లో ఉన్నాడు
- బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించండి
- బిజెపి రాజ్యసభ సభ్యులు లక్ష్మణ్

సూర్య కరీంనగర్ ప్రతినిధి

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రధాని మోదీ సామాజికవర్గం గురించి మాట్లాడే స్థాయి లేదని, రేవంత్ రెడ్డికి మతి తప్పిందని అందుకే ఇలాంటి మాటలు మాట్లాడుతున్నారని, అధికారంలో ఉన్నామని విర్రవీగి ఇష్టం వచ్చినట్టు (మిగతా 2లో)




# పోలింగ్ కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు కల్పించాలి

- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



సూర్య కరీంనగర్ ప్రతినిధి

ఈనెల 27న జరగనున్న పట్టభద్రుల, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికలకు పోలింగ్ కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. కరీంనగర్ లోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, వాణీనికేతన్ డిగ్రీ కళాశాల, ప్రభుత్వ ధన్గర్వాడి ఉన్నత పాఠశాల, గంగాధర (మిగతా 2లో)



# అర్హత లేని వైద్యం...అధికారుల పర్యవేక్షణ శూన్యం

**సూర్య జగిత్యాల**

జగిత్యాల జిల్లా కేంద్రంలోని మాతా శిశు ఆరోగ్య కేంద్రం, పాత బస్ స్టాండ్ సమీపంలో గల ప్రధాన ప్రభుత్వ ఆసుపత్రిలో ఓ సెక్యూరిటీ సంస్థ ద్వారా సుమారు 150 మంది సిబ్బందిని నియమించారు. ఇందులో పెషెంట్ కేర్ లు 30, సెక్యూరిటీ 70, స్వీపర్లు 50 వరకు ఉన్నారు. వీరిలో ఎవరి విధులు వారికే కేటాయిస్తారు. ఆసుపత్రికి వచ్చే రోగులను సంబంధిత వార్డుకు షిఫ్ట్ చేయడం, డిశ్చార్జి సమయంలో బయటి వరకు రోగుల వెంట ఉండటం రోగులకు బెడ్లు ప్రిపేర్ చేయడం పెషెంట్ కేర్ లు చేస్తుంటారు. వాహనాల పార్కింగ్, వార్డుల వద్ద కాపలా వంటి పనులు సెక్యూరిటీ సిబ్బంది చూస్తారు. ఆసుపత్రిలో పారిశుధ్య పనులు స్వీపర్లు చేస్తారు. వీరందరికి విధులు కేటాయించడం, హాజరు తీసుకోవడం, జీత భత్యాలు చెల్లించడం కోసం నలుగురు సూపర్వైజర్లు ఉంటారు. అయితే పెషెంట్ కేర్ లకు ఎక్కువగా పని ఉండక పోవడం వల్ల వీరిని ఆసుపత్రిలో ఇతర పనులకు కూడా వాడతారని సమాచారం. ఇందులో బాగంగా కొందరు డ్రైవర్లుగా, ఒకరు ఎక్స్ రే టెక్నీటియన్ గా, మరొకరు స్కానింగ్ టెక్నీటియన్ గా పని చేస్తున్నట్టు తెలిసింది. కాగా వీరికి వైద్యం చేయడం, కుట్లు, వేయడం, సెలైన్లు పెట్టడం, గాయాలకు మందు వేసి పట్టీలు కట్టడం, ఎక్స్ రే లు తీయడం, స్కానింగ్ చేయడం వంటి పనుల్లో ఎంత అనుభవం ఉన్నప్పటికీ అర్హత లేకుండా ఈ పనులు చేసినప్పుడు ఏదైనా చికిత్స వికటిస్తే రోగుల ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉంటుందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా నర్సులు, వైద్య సిబ్బంది వారి విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ అర్హత లేని వారితో వైద్యం చేపించి రోగుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని రోగులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జిల్లా స్థాయి అధికారులు తరచుగా తనిఖీలు చేస్తున్నప్పటికీ ఇక్కడి సిబ్బంది తీరు మార్చుకోకపోవడం వారి నిర్లక్ష్య వైఖరికి నిదర్శనం అని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఎవరికి కేటాయించిన విధుల్లో వారే కొనసాగేలా చర్యలు చేపట్టాలని, విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న సిబ్బంది పట్ల కఠినంగా వ్యవహరించాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు.

# కెసిఆర్ కి పట్టిన గతే రేవంత్ రెడ్డి కి పడుతుంది

(మొదటి పేజి తరువాయి)

మాట్లాడినోళ్ళు ఇప్పుడు ఎక్కడ ఉన్నారో రేవంత్ రెడ్డి గుర్తుంచుకోవాలని బిజెపి రాజ్యసభ సభ్యులు లక్ష్మణ్ ఘాటుగా వ్యాఖ్యానించారు. శనివారం రోజున కరీంనగర్ లోని శుభ మంగళ కన్వెన్షన్‌లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో లక్ష్మణ్ మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల్లో విశ్వాసాన్ని కోల్పోయిందని, అందుకే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫ్రస్ట్రేషన్ లో అవాకులు, చావకులు పేలుతున్నాడన్నారు. కాంగ్రెస్ సర్కార్ పట్ల ప్రజలు తీవ్ర వ్యతిరేకతో ఉన్నారని , అందుకే ప్రజల దృష్టిలో మరల్చడానికి రేవంత్ రెడ్డి ఇలాంటి చిల్లర కామెంట్స్ చేస్తున్నారని ఆయన ఫైర్ అయ్యారు. ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డికి కి ప్రధాని మోదీ కులం గురించి మాట్లాడడానికి సిగ్గు అనిపిస్తలేదా..? మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కుల గణన ఓ బోగస్ ప్రక్రియ అన్నారు. హిందూ ముస్లిం , బీసీ ముస్లిం అని ప్రపంచంలో ఎక్కడైనా ఉందా..? ఈ సర్వే దేశానికి రోల్ మోడలా..? రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సర్వే లెక్కలు బోగస్ అని తేలడంతోనే మళ్లీ సర్వే కు అవకాశం ఇచ్చారన్నారు. కుల గణనపై కాంగ్రెస్ ప్రభుత్వానిక చిత్తశుద్ధి లేదన్నారు .ఉంటే.. తెలంగాణలో రెండోసారి కులగనన ఎందుకు..? ముందు దీనికి సమాధానం చెప్పాలన్నారు. కాంగ్రెస్ ను నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరని, బీసీల పట్ల మీరు చేస్తున్న ద్రోహానికి ప్రస్తుతం బీసీలు కూడా కాంగ్రెస్ వైపు లేరన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలనే కసి ప్రజల్లో ఉందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన తీరు మార్చుకోవాలని , లేకపోతే మొన్న కెసిఆర్ నిన్న కేజ్రీవాల్ కు పట్టిన గతే నీకు పడుతుందనీ ఆయన హెచ్చరించారు. ఎన్నికల్లో కాంగ్రెస్ కు గాడిద గుడ్డు ఇచ్చినా రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి బుద్ధి రావడంలేదని , రాష్ట్ర ప్రభుత్వానికి సిగ్గు ఉంటే ముందు తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. మోడీ ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధి కోసం కట్టుబడి పనిచేస్తుంటే , ప్రజలను మోసం చేసి పబ్బం గడుపు కోవాలనే కాంగ్రెస్ కు జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రులు , టీచర్స్ తగిన బుద్ధి చెప్పాలన్నారు. బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థులు అంజిరెడ్డి, మల్క కొంరయ్యలకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఇట్టి సమావేశంలో బిజెపి ఎమ్మెల్యేలు పాయల్ శంకర్, వెంకటరమణారెడ్డి, మాజీ ఎమ్మెల్యే బోడిగే శోభ , జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి , మాజీ మేయర్ లు డి శంకర్, సునీల్ రావు , జిల్లా ప్రధాన కార్యదర్శులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, మాడ వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాద బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి అండ



**సూర్య, హుజురాబాద్**

ఒక ప్రైవేట్ కంపెనీ తరపున బ్యాంకాక్ టూర్ కి వెళ్ళిన వ్యాపారికి ప్రమాదం జరిగి అక్కడే చికిత్స పొందుతున్న వ్యక్తి ని స్వదేశానికి తీసుకురావడానికి ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కృషి చేశారు. వివరాలలోకి వెళితే.... హుజురాబాద్ మండలం చెల్పూర్ గ్రామానికి చెందిన పుల్ల సృజన్ జమ్మికుంటలో దళిత బంధు పథకం కింద పెయింటింగ్ షాప్ నిర్వహిస్తున్నాడు. కంపెనీ ఇచ్చిన ఆఫర్ తో బిజినెస్ టూర్ నిమిత్తం బ్యాంకాక్ వెళ్లిన సృజన్ కు యాక్సిడెంట్ జరిగింది. తలకు బలంగా గాయాలు కావడంతో ఆసుపత్రికి తరలించారు. చికిత్స నిమిత్తం సృజన్ బ్యాంకాక్ లో ఉండడంతో సృజన్ సతీమణి స్నేహ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిని కలవడం జరిగింది. తన భర్తను బ్యాంకాక్ నుంచి హుజురాబాద్ కు రప్పించాల్సిందిగా విజ్ఞప్తి చేసింది. వివరాలు తెలుసుకున్న కౌశిక్ రెడ్డి వెంటనే బ్యాంకాక్ వారితో పాటు బ్యాంకాక్ పంపించిన కంపెనీ తో మాట్లాడారు. బ్యాంకాక్ నుంచి బాధితున్ని హుజురాబాద్ కు రప్పించేందుకు అన్ని రకాల చర్యలను వెంటనే తీసుకుంటానని హామీ ఇచ్చారు. బాధితునికి కంపెనీ నుంచి రావాల్సిన అన్ని రకాల బెనిఫిట్స్ ఇప్పించాలని అన్నారు. భవిష్యత్తులో సృజన్ కుటుంబానికి అన్ని రకాలుగా అండగా ఉంటానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. దీంతో సృజన్ కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి చూపిన ఔదార్యానికి నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజలు అభినందలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాచనపల్లి మాజీ సర్పంచ్ పర్లపల్లి రమేష్ పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ ని తరిమికొడదాం భవిష్యత్తును కాపాడుదాం

**సూర్య, ఇల్లందకుంట**

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇల్లందకుంట యందు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే జయప్రకాష్ అధ్యక్షతన కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్, డిపార్ట్మెంట్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ తెలంగాణ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న యంగ్ ఎర్త్ లీడర్స్ ప్రోగ్రాం పుడమి నాయకులను ఎన్నుకున్నారు. కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ ప్రోగ్రాం ఆఫీసర్ పాలడుగు నగేష్, జిల్లా ఇన్చార్జ్ మామిడి శంకరయ్యలు మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులను చిన్నపిల్లల నుండే పర్యావరణ పరిరక్షణకై నాయకత్వ లక్షణాలను పెంపొందించే దిశగా ప్రేరేపించాలని పర్యావరణంలో భాగంగా భూమాతను పరిరక్షించాలని మట్టి, గాలి, నీరుతో మనం నిత్యం సంబంధం కలిగి ఉన్నామని అవి లేకపోతే మానవుని మొనగాడలేదని మొక్కల సంరక్షణ, ఔషధ మొక్కల పెంపకం వాటి ఉపయోగం పై అవగాహన కల్పించాలని ప్లాస్టిక్ నివారణ, మొక్కల రక్షణ , నీటినీ నిల్వ చేయడంపై పాంశాల విద్యార్థులకు అవగాహన కలిగించడం జరిగినదని అన్నారు. పాఠశాలలోని ఆరవ తరగతి నుండి 9వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులు అందర్నీ తరగతికి ఇద్దరు చొప్పున స్కూల్ ఎర్త్ క్లబ్ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగిందని , పై అంశంపై విద్యార్థులందరికీ అవగాహన కల్పించడం జరిగిందని తెలియజేశారు. తర్వాత పాఠశాలలోని పురాతన చెట్టును మొదటిగా గుర్తించి ఆ చెట్టును అలంకరించి ఒక పర్యావరణ దేవతగా పూజించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే. జయప్రకాష్, మెంటర్ టీచర్ జె. రాధిక రాణి, సుధాకర్ మరియు సిహెచ్. వేణు, కే .శంకర్, ఎం. సమ్మిరెడ్డి. అన్నపూర్ణ. కే. సత్యనారాయణ , సిహెచ్. కౌసల్య, ఏ. సురేష్, సిహెచ్. రామకృష్ణ , డి .ఉమాదేవి, మరియు పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.



# పోలింగ్ కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు కల్పించాలి

(మొదటి పేజి తరువాయి)

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పోలింగ్ కేంద్రాలను కలెక్టర్ శనివారం సందర్శించారు. పాఠశాలలో పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయబోయే గదులను, అక్కడి సౌకర్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులూ కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అన్నారు. ప్రతి పోలింగ్ స్టేషన్ సంఖ్యను ఓటర్లకు కనిపించే విధంగా ప్రదర్శించాలని ఆదేశించారు. అన్ని కేంద్రాల్లో వెలుతురు ఉండేలా చూడాలన్నారు. దివ్యాంగ ఓటర్లకు తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రతి ఓటరు స్వేచ్ఛగా ప్రశాంతమైన వాతావరణంలో తన ఓటు హక్కు వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని స్థానిక ఎమ్మార్వోలను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, ఆర్డిఓ మహేశ్వర్, తహసిల్దార్లు నరేందర్, అనుపమ, ఎంపీడీవో రాము, ఆర్ఐ లు శ్రీనివాస్, రాజు పాల్గొన్నారు.

# మామూళ్ల కోసం రవాణా శాఖ అధికారుల వేధింపులు

**- ఇవ్వకపోతే కేసులు నమోదు.. - నిరసనకు దిగిన లారీ ఓనర్...**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



మామూళ్ల కోసం రవాణాశాఖ అధికారులు వేధింపులకు గురి చేస్తున్నారంటూ బసంత్ నగర్ కు చెందిన లారీ ఓనర్ అనిల్ గౌడ్ శనివారం నిరసనకు దిగాడు.ప్రతినెలా మామూళ్ళు అడుగుతున్నారని ఇవ్వకపోతే కేసులు నమోదు చేస్తున్నారని ఆరోపిస్తూ పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఆర్టీవో కార్యాలయం వద్ద లారీ పైకి ఎక్కి విద్యుత్ తీగలు పట్టుకుంటానని నిరసనకు దిగాడు.కార్యాలయంలో పనిచేస్తున్న కొందరు అధికారులు ఒక్కో లారీకి నెలకు రూ.8 వేల లంచం వసూలు చేస్తున్నట్టు ఆరోపించాడు. మామూళ్ళు ఇవ్వనందుకు తన లారీపై కేసు చేసినట్టు ఆయన ఆరోపించారు.దీంతో విసిగిపోయి కార్యాలయం ఎదుట నిరసన చేపట్టినట్లు అనిల్ గౌడ్ తెలిపాడు. రవాణా శాఖ సిబ్బంది కిందికి దిగాలని విన్నవించినా అనిల్ గౌడ్ ఒప్పుకోకపోవడంతో పాటు తనను లంచం అడిగిన అధికారులను సస్పెండ్ చేస్తేనే దిగుతానని మొండికేశాడు.ఆర్టీవో కార్యాలయంలో అక్రమ వసూళ్లు సర్వసాధారణం అయిపోయాయని, అధికారులు భయపెట్టి డబ్బులు వసూలు చేస్తున్నారని,దీనిపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా అధికారులు మామూళ్ళు వసూలు చేయడం మానుకోవాలని డిమాండ్ చేశారు.

# వృక్షార్చన పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి

**సూర్య, హుజురాబాద్**



మాజీ సీఎం కేసీఆర్ జన్మదినం సందర్భంగా గ్రీన్ ఇండియా ఛాలెంజ్ సృష్టికర్త, మాజీ రాజ్యసభ సభ్యులు జోగినపల్లి సంతోష్ కుమార్ నిర్వహిస్తున్న వృక్షార్చన పోస్టర్ ను శనివారం హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ప్రతి ఒక్కరూ కనీసం మూడు మొక్కలు నాటాలని, మొక్కలు నాటడం మాత్రమే కాదు, వాటిని సంరక్షించడం మన బాధ్యత అని, ఇది మన భవిష్యత్ తరాలకు అందించే అమూల్యమైన బహుమతి అన్నారు. కేసీఆర్ కు మనం అందించే ఉత్తమ జన్మదిన కానుక కూడా ఇదే అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టిఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

# మున్సిపాలిటీలో టీబీ నిర్మూలన పై అవగాహన సదస్సు

**సూర్య, చొప్పదండి**

పురపాలక సంఘం చొప్పదండి కార్యాలయంలో మహిళా స్వశక్తి సంఘాల సభ్యులు,మున్సిపల్ శానిటేషన్ కార్మికులకు జాతీయ టీబీ నిర్మూలన నిక్షయ్ శివిర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా టీబీ నిర్మూలన కోర్డినేటర్ అశోక్ మాట్లాడుతూ టీబీ లక్షణాలను, సోకిన తరువాత తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి తెలియజేసారు. టీబీ సోకితే ఆలస్యం చేయకుండా వెంటనే చికిత్స చేసుకోవాలని లేదంటే ప్రాణాలను కోల్పోయే పరిస్థితి ఉంటుంది అని వివరించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ శ్రీ కీర్తన, సమీనా బేగం , మున్సిపల్ మేనేజర్ డి .ప్రశాంత్, సిహెచ్ఓ వెంకటస్వామి, మెప్మా ఏడిఎంసీ మల్లీశ్వరి, ఏఎన్ఎం విజయలక్ష్మి, పుష్పలత, మెప్మా ఆర్పీలు, ఆశా కార్యకర్తలు, మహిళా సంఘాల సభ్యులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
రాజన్నసిరిసిల్ల
ఆదివారం 16 ఫిబ్రవరి 2025





# లో వోల్టేజితో ఎండుతున్న పంటలు..!

**- ఎండిన పంటలతో ఆగమవుతున్న అన్నదాతలు**
**- ముస్తఫానగర్ ట్రాన్స్ఫార్మర్ వద్ద నిరసన తెలుపుతున్న రైతులు**
**- సమస్య పరిష్కరించని సెస్ అధికారులు**

**సూర్య గంభీరావుపేట**

లో వోల్టేజీతో పంటలు ఎండిపోతున్నాయని గంభీరావుపేట మండలం ముస్తఫా నగర్ గ్రామ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో వ్యవసాయ పంపుల కింద రైతులు వరి సాగు చేశారు. బోర్లు బావుల్లో సాగునీరు సమృద్ధిగా ఉంది. కానీ మోటార్లు నడవడానికి విద్యుత్ సరఫరా అంతరాయం కలుగుతుంది. దీంతో వరి





పొలాలు ఎండిపోతున్నాయి. నెల రోజుల వ్యవధిలో లో వోల్టేజ్ సమస్యతో ఇప్పటివరకు ట్రాన్స్ఫార్మర్ రెండుసార్లు కాలిపోయిందని, మూడు రోజుల క్రితం ట్రాన్స్ఫార్మర్ కాలిపోయినలో వోల్టేజ్ సమస్యను సెస్ అధికారులు పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని శనివారం ముస్తఫా నగర్ గ్రామ రైతులు ట్రాన్స్ఫార్మర్ వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఒకే ట్రాన్స్ఫార్మర్ పరిధిలో సుమారు 40 ఎకరాలలో లోవోల్టేజ్ సమస్యతో చిరు పొట్ట దశలో ఉన్న వరి పంటలు ఎండిపోతుంటే ఏమి చేయలేని దుస్థితి నెలకొన్నదని లో వోల్టేజ్ సమస్యపై కరెంటోళ్లకు ఎన్ని మార్లు మొరపెట్టుకున్న సమస్యను పరిష్కరించడం లేదని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో శివంది దేవయ్య, అక్బర్, రాజు, శివంది దేవేందర్, కంటే దేవయ్య, దోమకొండ రాజయ్య, భూమయ్య, శివంది రాములు, శ్రీనివాస్, కృష్ణ కాంత్, కొరిపెల్లి శేఖర్ రావు, తదితరులు ఉన్నారు.

# గిరిజనుల అభివృద్ధికి సేవాలాల్ ఎనలేని త్యాగం

**- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ - సంత్ సేవాలాల్ - జయంతి వేడుకల్లో ఆది శ్రీనివాస్**

**సూర్య వేములవాడ**

వేములవాడ నియోజకవర్గ సంత్ శ్రీశ్రీశ్రీ సేవాలాల్ మహారాజ్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన గిరిజనుల ఆరాధ్య దైవం సంతు సేవాలాల్ మహారాజ్ 286 జయంతి ఉత్సవాల్లో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూప్రజలందరికి సంతు సేవాలాల్ 286 జయంతి శుభాకాంక్షలు తెలిపారు.





బంజారాల ఆరాధ్య దైవం సేవాలాల్ సేవలు చీరస్మరణీయం అని అన్నారు. గిరిజనుల అభివృద్ధి కోసం ఎన్నో త్యాగాలు చేసిన సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు ప్రతి ఏడ నిర్వహించుకోవడం అభినందనీయం అన్నారు. ప్రజా ప్రభుత్వంలో ప్రభుత్వం తరపున సంతు సేవాలాల్ జయంతి వేడుకలు నిర్వహించడం జరుగుతుందని, మహనీయుడు 286 సంవత్సరాల క్రితం జన్మించి గిరిజనులకు ఒక ఆరాధ్య దైవంగా మారారని తెలిపారునేడు దేశ వ్యాప్తంగా సంతు సేవాలాల్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారన్నారు. వారు చెప్పిన విధంగా మంచిని స్వీకరించి చెడును విడిచిపెట్టాలని, మహనీయుల ఆలోచనలు తీసుకొని నేటి యువత జీవితంలో ముందుకు పోవాలని సూచించారు. దారి తప్పుతున్న సమాజానికి మహనీయుల జయంతి ఒక దిక్సూచిగా మారతాయని, గిరిజనులకు సంబంధించిన హక్కులను రక్షించడానికి ప్రభుత్వం ముందు ఉంటుందన్నారు. సంత్ సేవాలాల్ మహారాజ్ మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలనీ చెప్పినట్లుగా అనుసరిస్తూ ప్రజా ప్రభుత్వంలో గంజాయి రహిత రాష్ట్రంగా మారడానికి కృషి చేస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ ఆయన అడుగుజాడల్లో నడుస్తూ జాతి ఐక్యత అభివృద్ధి కోసం కృషి చేయాలని కోరారు.

# విద్యార్థుల సృజనాత్మకతను వెలికి తీయాలి...

**- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ - రుద్రంగి కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ఘనంగా సైన్స్ ఫెయిర్**

**సూర్య రుద్రంగి**

విద్యార్థుల సృజనాత్మకతను వెలికి తీస్తే కొత్త ఆవిష్కరణలపై అవగాహన పెంచుకుంటే టెక్నాలజీ పట్ల ఆసక్తి పెరిగి భవిష్యత్తులో మంచి శాస్త్రవేత్తలుగా ఎదిగే అవకాశం ఉంటుందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. శనివారం రుద్రంగి మండల కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో ఏర్పాటు చేసిన సైన్స్ ఫెయిర్ ను ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సైన్స్ ఫెయిర్లో ప్రదర్శించిన వివిధ రకాల ఎగ్జిబిట్లను నాయకులతో కలిసి



ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆసక్తిగా తిలకించారు. వాటికి సంబంధించిన వివరాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల ప్రతిభను అభినందించారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న సాంకేతిక, వైజ్ఞానిక సృజనాత్మకతను వెలికితీసేందుకు ఇలాంటి. కార్యక్రమాలు ఎంతో దోహదపడుతాయన్నారు. ప్రిన్సిపాల్ హరినాథ్ రాజు మాట్లాడుతూ పాఠశాలలో ఏర్పాటు చేసిన సైన్స్ ఫెయిర్ దాదాపు 180 ఎగ్జిబిట్లను ప్రదర్శించిచడం జరిగిందని, వాటిని తిలకించేందుకు తమ పాఠశాల విద్యార్థులతో పాటు మండలంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అవకాశం కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఎలిగేటి నరేష్, డైరెక్టర్లు తీపిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎర్రం గంగనర్సయ్య, పడాల సురేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు గాలిపల్లిలో ఉచిత మెగా నరాల వైద్య శిబిరం

**సూర్య. ఇల్లంతకుంట**

నేడు మండలంలోని గాలిపల్లి లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో శ్రీ ధన్వి న్యూరో స్పెషాల్టీ చైతన్యపురి కరీంనగర్ ఆసుపత్రి వైద్యులు, గాలిపల్లి గ్రామ వాస్తవ్యులు తాటికొండ అనీల్ కుమార్ ఉచిత మెగా నరాల వైద్య శిబిరం నిర్వహించ తలపెట్టినట్లు శనివారం తెలిపారు. ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 3 వరకు వుంటుందని, బిపి, కొలస్ట్రాల్, షుగర్, (బయోతేసి మెట్రి నరాల పరీక్ష )కనసల్ట్ ఫీజు, పక్షవాతం, మూర్ఛ వ్యాధి, తల నొప్పి, వెన్ను పూస, నడుము నొప్పి, తిమ్మర్లు, అరికాళ్ళ మంటలు తో పాటు వ్యాధిని బట్టి చికిత్స లు చేసి ఉచిత మందులు ఇవ్వనున్నట్లు డాక్టర్ అనీల్ కుమార్ ఎండి, న్యూరో పిజీషియాన్ తెలిపారు. మండలం లోని అన్నీ గ్రామాల ప్రజలు ఉచిత వైద్య శిభిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## శ్రీ సంతు సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు

**సూర్య సిరిసిల్ల టౌన్**



రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో శ్రీ సంతు సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సిరిసిల్ల జిల్లా కేంద్రంలో గిరిజనుల ఆరోగ్య దైవం శ్రీ సంతు సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. నేటి మధ్యాహ్నం సిరిసిల్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం నుండి భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎదురు గుట్ట సమీపంలోని బంజారా భవన స్థలంలో సేవాలాల్ జయంతి వేడుకల్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చర్జ్ కేకే మహేందర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బంజారా భవనం నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వాన్ని నిధులు సమకూరుస్తానని తెలిపారు. గిరిజనులంతా ఐక్యంగా ఉండాలని ప్రభుత్వం నుండి వారికి రావాల్సిన హక్కుల్ని నెరవేరుస్తామని తెలిపారు.

## అంబేద్కర్ యువజన సంఘానికి కుర్చీల వితరణ

**సూర్య. ఇల్లంతకుంట**



మండలంలోని పెద్దలింగాపూర్ గ్రామంలోని అంబేద్కర్ యువజన సంఘం కు అదే గ్రామానికి చెందిన కేతిరెడ్డి నవీన్ కుమార్ రెడ్డి తనవంతు సహాయంగా కుర్చీలను వితరణగా శనివారం అందజేశారు. సంఘం అభివృద్ధికి పాటుపడుతూ ఒక మ్యాట్ 16 కుర్చీలు, రెండు ఫ్యాన్‌లను సంఘ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంఘం అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తానని నూతనంగా ఎన్నిక కాబడిన డా. బిఆర్ అంబేద్కర్ యువజన సంఘం కమిటీ అధ్యక్షులు పసుల నరేష్‌ని సన్మానించి సంఘ సభ్యులకు అభినందనలు తెలిపారు. అనంతరం సంఘ సభ్యులు నవీన్ రెడ్డినీ శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గన్నేరం నర్సయ్య, కోలాపురం మహేశ్, కేతిరెడ్డి శరత్ రెడ్డి, సంఘ సభ్యులు, గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## నేరాల నియంత్రణకు కీలకం సిసికెమెరాలు

**- మరిగడ్డ గ్రామ ప్రజలను అభినందించిన ఏ.ఎస్.పి శేషాద్రి రెడ్డి**

**సూర్య.చందుర్తి**



చందుర్తి మండలంలోని మర్రిగడ్డ గ్రామంలో సిసి కెమెరాలు ప్రారంభోత్సవం జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎఎస్పి శేషాద్రి రెడ్డి హాజరై సిసి కెమెరాలు ప్రారంభోత్సవం చేశారు, గ్రామాల్లో నేరాల నియంత్రణకే సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు, అనంతరం ఏ.ఎస్.పి శేషాద్రి రెడ్డి మాట్లాడుతూ మర్రిగడ్డ గ్రామ ప్రజలను అభినందిస్తూ ప్రతీ గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సీసీ కెమెరాల వల్ల దొంగతనాలు జరగకుండా ఉంటాయని గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు వల్ల నేర నియంత్రణ జరుగుతుందిని, నేర విచారణలో సీసీ కెమెరాలు ప్రముఖ పాత్ర వహిస్తాయి అని తెలిపారు. ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసుల తో సమానమని, సీసీ కెమెరాల వల్ల భద్రత ప్రమాణాలు మెరుగుపడతాయని తెలిపారు. అలాగే రోడ్డు ప్రమాదాలు, దొంగతనాల నివారణకు రోడ్డు ప్రమాదాల్లో వాహనాలను గుర్తించేందుకు సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. గ్రామంలోని ప్రధాన రహదారులు బస్టాండ్ చౌరస్తాలో ఏర్పాటు చేస్తే నేరాలను అరికట్టవచ్చని తెలిపారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు గ్రామ పెద్దలు, దాతలు సహకరించాలని సూచించారు. కార్యక్రమంలో చందుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు, ఎస్సై అంజయ్య, ప్రొబెషనల్ ఎస్సై అనిల్ కుమార్, పోలీస్ సిబ్బంది మర్రి గడ్డ గ్రామ ప్రజలు పాల్గొన్నారు,

## నంబర్ ప్లేట్ లేకుంటే కఠిన చర్యలు

**- వీర్నపల్లి ఎస్ఐ**

**సూర్య వీర్నపల్లి**

వీర్నపల్లి మండలంలోని పలు గ్రామాల్లో నంబరు ప్లేట్లు లేని వాహనాలపై ఎస్ఐ ఎల్లయ్య గౌడ్ శనివారం స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. పోలీస్టేషన్ పరిధిలోని ముఖ్య కూడలిలో మొత్తం (2) ట్రాక్టర్, ట్రాలీ, 5 ఇతర వాహనాలను గుర్తించినట్లు తెలిపారు. అనంతరం వాటికి అక్కడిక్కడే నంబర్ ప్లేట్ రాయించి, జరిమానాలు విధించి పెండింగ్ ఈ చాలానాలు వసూలు చేసినట్లు వెల్లడించారు.

# మిషన్ భగీరథ లీకేజీలతో ప్రజలకు తప్పని తిప్పలు

## - మురుగునీరే శరణ్యం - నిమ్మకు నీరేత్తినట్టు వ్యవహరిస్తున్న అధికారులు - ఆందోళనలో ప్రజలు

**సూర్య కోరుట్ల రూరల్**

మండలంలోని గ్రామాలలో మెడిసిన్ భగీరథ ద్వారా త్రాగునీరు అందించే పైపులు చెడిపోవడంతో గృహవసరాలు నిమిత్తం అందే నీరు కాలుష్యమై మురుగు నీరు ఎరుపు రంగులో మట్టి నీరు రావడంతో ప్రజలు రోగాల బారిన పడే అవకాశం ఉందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దాదాపు 20 రోజుల క్రితం డబ్బా గ్రామం గోదావరివద్ద ఉన్న మిషన్ భగీరథ రిజర్వాయర్ నుండి అందించనీటి పైప్లైన్లు చెడిపోవడంతో వారం రోజుల పాటు త్రాగునీరు ఆపివేసి చెడిపోయిన పైపులైన్లను బాగు చేసి మళ్ళీ పునరుద్ధరించారు కానీ ఎలాంటి ఫలితం లేదు. పైపులను బాగు చేసి త్రాగునీరు పునరుద్ధరించక మళ్ళీ యధాతతమేనని పునరుద్ధరించక ముందు త్రాగునీరు బాగుగా ఉండేవని పునరుద్ధరించాక మాత్రం అందుకు భిన్నంగా త్రాగునీరు అందిస్తున్నారని నీరు వస్తున్నాయని అధికారులకు ఫిర్యాదు చేసిన ఫలితం లేదని అధికారులు నిమ్మకు నీరు ఎత్తి నట్టు వ్యవహరిస్తు న్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



పలు గ్రామాల ప్రజలు సోషల్ మీడియా ద్వారా వీడియోలు ఫోటోలను పెడుతున్న కానీ ఎలాంటి ఫలితం లేదు ప్రజలు నీరు కాలుష్యంగా రావడంతో కాలుష్య నీరు త్రాగుతే రోగలవారిని పడతామని ప్రజలు భయాందోళనలు చెందు తున్నారు. కొంతమంది శుద్ధ జలాలను వ్యాపారుల వద్ద కొనుగోలు చేసుకుని త్రాగుతున్న వైనం నెలుకుందని నిరుపేదలు దేవుడా నీవే దిక్కు అంటూ కాలుష్య జనలని వినియోగిస్తు న్నారు ఇకనైనా అధికారులు కళ్ళు తెరిచి పైప్ లైన్ లను బాగు చెసి ప్రజలను రోగాల బారిన పడకుండా చూడాలని అధికారులను కోరుతున్నారు.

**- త్రాగునీరు మురుకులు రావడంతో ప్రజలకు ఇబ్బందులు, మాజీ సర్పంచ్**



పది రోజుల నుండి త్రాగునీరు మురుకులు రావడంతో ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని వారం రోజులపాటు త్రాగునీరు బందు చేసి డబ్బా గోదావరి వద్ద పైపులను మరమ్మత్తు చేసిన ఫలితం శూన్యమని వేసవి కాలం కావడంతో ప్రజలకు త్రాగునీరు అధికంగా ఉంటుందని ఇదే సమయంలో మురికినీరు రావడంతో ప్రజలు వ్యాపారులపై ఆధారపడుతునారని అధికారులు వినంత త్వరగా మనమత్తులు చేపట్టి ప్రజలకు శుద్ధమైన త్రాగునీరు అందచేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# ఎమ్మెల్సీ పోలింగ్ విధులపై సంపూర్ణ అవగాహన ఉండాలి

## - జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ - పీఓలు, ఏపీఓల శిక్షణ తరగతులు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

నిజామాబాద్, కరీంనగర్, మెదక్, ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాలతో కూడిన ఉపాధ్యాయ, పట్టభద్రుల శాసన మండలి ఎన్నికలకు సంబంధించి ప్రిసైడింగ్ ఆఫీసర్లు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్లు పోలింగ్ ప్రక్రియ పై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ అన్నారు. జిల్లా ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు జిల్లాలోని ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులు, ఓపీఓలకు జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో శనివారం మొదటి విడుత శిక్షణ తరగతులను నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం మార్గదర్శకాలు, నిబంధనలకు సంబంధించిన ప్రతి ఒక్క అంశాన్ని తెలుసుకోవాలని సూచించారు. ప్రధానంగా అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలతో పోలిస్తే, శాసన మండలి ఎన్నికల పోలింగ్ ప్రక్రియ కొంత భిన్నంగా ఉంటుందని తెలిపారు. బ్యాలెట్ పద్ధతిన జరిగే ఎమ్మెల్సీ పోలింగ్ ప్రక్రియలో ఓటింగ్ నిర్వహణకు కొంత ఎక్కువ వ్యవధి పట్టే అవకాశాలు ఉన్నందున ఓపిగ్గా, సంయమనంతో వ్యవహరిస్తూ సమర్ధవంతంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. 27వ తేదీన ఉదయం 8.00 గంటల నుంచి సాయంత్రం 4.00 గంటల వరకు పోలింగ్ సమయం ఉంటుందని గడువులోపు పోలింగ్



కేంద్రం పరిధిలో క్యూ లైన్లో ఉన్న వారికి టోకెన్ నెంబర్లు అందించి ఓటింగ్ చేయించాలని ఆదేశించారు. ఈ నెల 26వ తేదీన ఉదయం 8.00 గంటలకు ప్రిసైడింగ్ అధికారులు తమ బృందంతో డిస్ట్రిబ్యూషన్ సెంటర్లకు చేరుకోవాలని సూచించారు. పోలింగ్ సామగ్రి, బ్యాలెట్ బాక్సులను క్షుణ్ణంగా పరిశీలించుకోవాలని, చెక్ లిస్టు అనుగుణంగా మెటీరియల్ అంతా ఉందా లేదా సరిచూసుకోవాలని స్పష్టం చేశారు. అధికార యంత్రాంగం సమకూర్చిన వాహనంలోనే పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. ఏ చిన్న తప్పిదానికి కూడా తావు లేకుండా పూర్తి పారదర్శకంగా, స్వేచ్ఛాయుత వాతావరణంలో పోలింగ్ జరిగేలా సమర్ధవంతంగా విధులు నిర్వర్తించాలని అన్నారు.నిర్లక్ష్యానికి తావిస్తూ, తప్పిదాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పోలింగ్ కేంద్రాలలోనికి సెల్ ఫోన్లు తీసుకెళ్లేందుకు అనుమతి లేదని స్పష్టం చేశారు. డిస్ట్రిబ్యూషన్ రోజు బ్యాలెట్ బాక్సులు తీసుకొని, పోలింగ్ ప్రక్రియ ముగిసిన తర్వాత కరీంనగర్ లోని రిసెప్షన్ సెంటర్ లో అప్పగించాల్సిన బాధ్యత ప్రిసైడింగ్ అధికారులదేనని స్పష్టం చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ బ్యాలెట్ పేపర్లు, బ్యాలెట్ బాక్సులను పీఓలు తమ పర్యవేక్షణలో ఉంచాలని జాగ్రత్తలు సూచించారు. ఓటర్లు, అభ్యర్థుల ఏజెంట్లు వివిధ అంశాలపై సందేహాలను నివృత్తి చేయాల్సిన బాధ్యత పీఓలదేనని స్పష్టం చేశారు. పోలింగ్ అనంతరం పక్కాగా రికార్డు బుక్కులలో వివరాలను పొందుపరుస్తూ నివేదిక తయారు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా పీఓలు, ఏపీఓలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నిర్వర్తించాల్సిన బాధ్యతలపై మాస్టర్ ట్రైనర్లు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. జగిత్యాల జిల్లాలో 51 పట్టభద్రుల పోలింగ్ స్టేషన్ల, 20 ఉపాధ్యాయ పోలింగ్ స్టేషన్లు కలవని, వీటిలో 18 కామన్ పోలింగ్ స్టేషన్లు కలవని తెలిపారు. పై పోలింగ్ స్టేషన్లో తేదీ 27 ఫిబ్రవరి 2025 రోజున జరగబోయే పట్టభద్రుల, ఉపాధ్యాయుల నియోజకవర్గ ఎన్నికలకు సంబంధించి శిక్షణ తరగతులను పూర్తి చేయడం జరిగినది. దానికి సంబంధించి పూర్తి ఏర్పాట్లను చేయడం జరిగిన దని జిల్లా కలెక్టర్ తెలిపారు.కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ బిఎస్ లత, మెట్టుపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి ఎన్ శ్రీనివాస్ పాల్గొన్నారు.



## బంజారాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుంది

**- చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**



**సూర్య కొడిమ్యాల**

రాష్ట్ర ప్రభుత్వం బంజారాల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికల రూపొందిస్తుందని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. శనివారం సద్గురు సంతు శ్రీ సేవాలాల్ మహారాజ్ 286వ జయ ంతి సందర్భంగా మండలంలోని గంగారం తండా గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సేవాలాల్ మహారాజ్ ఆలయానికి నిధులు మంజూరు చేస్తామని, గ్రామంలోని పలు అభివృద్ధి పనులు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్ర మంలో కొడిమ్యాల సింగిల్ విండో చైర్మన్ మేన్నేని రాజనర్సింగరావు, నాయకులు వినోద్, భోజ్యా నాయక్ పాల్గొన్నారు.

## నల్లగొండ నరసింహ స్వామి హుండీ లెక్కింపు

**సూర్య కొడిమ్యాల**



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం నల్లగొండ శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో ఐదు రోజుల పాటు జరిగిన బ్రహ్మోత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన హుండీలను అధికారులు శనివారం లెక్కించారు. ఈ సందర్భంగా 17,14,324/- లక్షల రూపాయల నగదు, 31 గ్రాముల మిశ్రమ బంగారం, 7 కిలోల మిశ్రమ వెండి ఆదాయంగా వచ్చినట్లు ఈవో వెంకన్న తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి రాజమౌళి, జూనియర్ అసిస్టెంట్ రవి తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండానే సబ్ స్టేషన్ మరమ్మత్తులు పూర్తి

**- ఏఈ ప్రవీణ్**

**సూర్య జగిత్యాల**



నేవర్ కరెంట్ కట్ లేకుండా జగిత్యాల టౌన్-3 సెక్షన్లో హౌసింగ్ బోర్డ్ సబ్ స్టేషన్ మెంటేనెన్స్ చేసినట్టు ఏఈ ప్రవీణ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సీఎండీ వరుణ్ రెడ్డి ఆదేశాలనుసరంగా ఇంతకు ముందెన్నడూ లేని విధంగా మొదటి సారిగా విద్యుత్ సరఫరాలో వినియోగదారులకు ఎలాంటి అంతరాయం లేకుండా జగిత్యాల జిల్లా కేద్రంలోని టౌన్ 3 సెక్షన్ ఆఫీసు పరిదిలోని హౌసింగ్ బోర్డు సబ్ట్బేషన్ మరమత్తులు పూర్తి చేయడం జరిగిందన్నారు. ఎలాంటి సాంకేతిక సమస్యలు తలెత్తకుండా టోటల్ మెంటనన్స్ విజయవంతంగా పూర్తి చేశామని టౌన్ 3 విద్యుత్ శాఖ ఏ ఈ బి.ప్రవీణ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా సూపరింటెడ్డింగ్ ఇంజనీర్ సాలియ నాయక్, జగిత్యాల డీఈ గోపీకృష్ణ, డీఈ టెక్నికల్ గంగారాం, జగిత్యాల టౌన్ ఏడీఈ జవహర్ నాయక్, ఏఈ టీ ఆర్ ఈ రహీమ్ టౌన్ 3 సిబ్బంది పాల్గొన్నారు.

## వివాహిత ఆత్మహత్య

**సూర్య పెగడపల్లి**



వ్యక్తిగత కారణాలతో పిల్లలతో కలిసి ఆత్మహత్యాయత్నం చేసిన వివాహిత మృతి చెందిన ఘటన శుక్రవారం చోటు చేసుకుంది. ఎస్సై రవి కిరణ్ తెలిపిన వివరాల ప్రకారం మండలం లోని మద్దులపల్లి గ్రామానికి చెందిన కంబాల హారిక(30)అనే వివాహిత తన ఇద్దరు పిల్లలు కృష్ణంత్ (10), మయంత లక్ష్మి(8)లతో కలిసి తన ఇంట్లో గురువారం ఎవరూ లేని సమయంలో పురుగుల మందు సేవించగా అదే రోజున వారిని జిల్లా కేంద్రంలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ లోని యశోదకు తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందిందని, ఆమె పిల్లల పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. మృతురాలి సోదరుడు ఒళ్లెం కుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు, పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని ఎస్సై రవి కిరణ్ తెలిపారు.

## మరోసారి కుల గణన సర్వే చేపట్టడం హర్షనీయం

**- టీపీసీసీ లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ షేర్ నర్సారెడ్డి**

**సూర్య-కోరుట్ల**



కులగణనలో పాల్గొనని కుటుంబాల కోసం మరోసారి సర్వే చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడం పట్ల టిపిసిసి లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ శేర్ నర్సారెడ్డి ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఈనెల 16వ తేదీ నుండి 28వ తేది వరకు కుల గణనకు 12 రోజులు అవకాశం కల్పిస్తామని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడం అభినందనీయమన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో 42 శాతం రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించేందుకు మార్చి నెల మొదటివారంలో అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టి ఆమోదించడంతో పాటు కేంద్ర ప్రభుత్వానికి పంపాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడం రిజర్వేషన్ల సాధనలో గణనీయమైన ముందడుగు అని పేర్కొన్నారు. బిసి కులగణన అనంతరం బిసి డెడికేషన్ కమిషన్ సిఫార్సుల ఆధారంగా 42 శాతానికి రిజర్వేషన్లను పెంచడమే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను స్వాగతిస్తున్నామన్నారు. ఇప్పటివరకు కుల గణన సర్వేలో పాల్గొనని వారంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. బిసి సంఘాలు, కాంగ్రెస్ కార్యకర్తలు సర్వే సిబ్బందితో కలిసి ఇంటింటికి వెళ్లి కుటుంబాల వివరాలు నమోదు చేయించాలనీ, ఈ ప్రక్రియను విజయవంతం చేయాలని టిపిసిసి లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ శేర్ నర్సారెడ్డి విజ్ఞప్తి చేశారు.

## వాట్సప్ గ్రూప్ లలో ఆరోపణలు చేస్తే చట్టపరంగా చర్యలు

**సూర్య బీర్పూర్**

బీర్పూర్ మండలంలోని ప్రతి గ్రామానికి చెందిన వాట్సప్ గ్రూపులలో ఒక వ్యక్తి పేరును ఉద్దేశించి గాని ఒక పార్టీ పేరును ఉద్దేశించి గాని ఆరోపణలు చేస్తూ మెసేజ్ లు పెట్టకండని పోలీసులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇట్టి వాట్సాప్ గ్రూపులలో అలాంటి మెసేజ్లు ఏవైనా వస్తే తొందరగా గుర్తించి అడ్మిన్ వ్యక్తులు తొలగించవలెనన్నారు. లేనిచో అట్టి మెసేజ్ పెట్టిన వ్యక్తిపై అడ్మిన్ లపై చట్టపరమైన చర్యలు తీసుకోబడునని హెచ్చరించారు.


నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
పెద్దపల్లి
ఆదివారం 16 ఫిబ్రవరి 2025
5

# 13 ఎంపిటిసి స్థానాలు... 64 బూతులు ... 38192 ఓట్లు

## - జనాభా ప్రాతిపదికన ఎంపిటిసి స్థానాల ఎంపిక

**సూర్య, సెంటినరీ కాలనీ 03 :** రామగిరి మండలంలో 17 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. 2011 పాపులేషన్ ప్రకారం 45,768 మంది జనాభా ఉంది. ఈ లెక్క ప్రకారం ప్రతి 3వేల జనాభా కు ఎంపిటిసి స్థానాన్ని ఎంపిక చేశారు. 45,768 జనాభా లెక్క ప్రకారం రామగిరి మండలానికి 13 ఎంపిటిసి స్థానాలు వస్తున్నాయి. రత్నాపూర్ ఎంపిటిసి స్థానంలో 3154, పన్నూర్-1లో 3275, పన్నూర్-2లో 3054, పన్నూర్-3లో 3000, సుందిళ్ల ఎంపిటిసి స్థానంలో (సుందిళ్లలో 3516, ముస్త్యాల 1309 మొత్తం కలుపుకొని 4825), జల్లారం ఎంపిటిసి స్థానంలో (జల్లారం 1683, చందనాపూర్ 938 కలుపుకుని మొత్తం 2621), పెద్దంపేట ఎంపిటిసి స్థానంలో 2735 జనాభా, కలవచర్ల ఎంపిటిసి స్థానంలో (కలవచర్ల 4653, లొంకకేసారం 1030 మొత్తం కలుపుకొని 5683 జనాభా), బేగంపేట ఎంపిటిసి స్థానంలో 3810




జనాభా, నాగేపల్లిలో (నవాబ్ పేట 941, నాగేపల్లి 2399 కలుపుకుని మొత్తం 3340 జనాభా), లద్నాపూర్ ఎంపీటీసీ స్థానంలో (ఆదివారం పేట 1477, లద్నాపూర్ 2078 మొత్తం కలుపుకొని 3555 జనాభా), బుధవారం పేట ఎంపిటిసి స్థానంలో (బుధవారం పేట 1288, రాజాపూర్ 1171 కలుపుకొని 2459 జనాభా), వెంకట్రావుపల్లి ఎంపిటిసి స్థానంలో 4527 జనాభాతో ఎంపిటిసి స్థానాల ఎంపిక జరిగింది. ఈ విషయంపై ఎంపిడివో వివరణ కోరగా సెక్షన్ ఆఫ్ 144 ఆఫ్ పిఆర్ యాక్ట్-2018 ప్రకారం కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశాలతో డ్రాఫ్ట్ పబ్లికేషన్ పూర్తి అయిందని తెలిపారు.

**- ఓటర్లు, బూతుల వివరాలు ఇవే...**

రత్నాపూర్ ఎంపిటిసి స్థానంలో 5 బూతులు 3132 ఓటర్లు, లద్నాపూర్‌లో 5 బూతులు 3268 ఓటర్లు, సుందిళ్లలో 7 బూతులు 4260 ఓటర్లు, జల్లారంలో 5 బూతులు 2578 ఓటర్లు, పెద్దంపేటలో 4 బూతులు 2264 ఓటర్లు, నాగేపల్లిలో 3 బూతులు 2080 ఓటర్లు, పన్నూర్-1లో 3 బూతులు 1905 ఓటర్లు, పన్నూర్-2లో 3 బూతులు 2030 ఓటర్లు, పన్నూర్-3లో 3 బూతులు 1635 ఓటర్లు, కలవచర్లలో 8 బూతులు 4976 ఓటర్లు, బుధవారం పేటలో 4 బూతులు 2332 ఓటర్లు, బేగంపేటలో 7 బూతులు 4017 ఓటర్లు, వెంకట్రావుపల్లిలో 7 బూతులు 3715 ఓటర్లను కలుపుకొని 13 ఎంపిటిసి స్థానాలలో 38192 ఓటర్లు ఉన్నారని ఎంపిడివో, ఎంపీవో దేవర కొండ ఉమేష్‌లు తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీ అంటేనే మోసాలకు ప్రతిరూపం

## - ఇసుక లారీలు బంద్ చేయిస్తానన్నమాట ఏమైంది - 24గంటల ఇసుక పాలసీని తీసుకువచ్చిన మంథని ఎమ్మెల్యే

## - ఇసుక తరలింపుపై ఇచ్చిన మాటకు సమాధానం చెప్పాలే - మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

**సూర్య, మంథని**

కాంగ్రెస్ పార్టీ అంటేనే మోసాలకు ప్రతిరూపమని ఏ అంశాన్ని వదలకుండా అన్నింటిని దోచుకుంటున్నారని మంథని మాజీఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం 24గంటల ఇసుక పాలసీని తీసుకురావడంపై శనివారం మంథని పట్టణంలోని రాజగృహాలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మోసాలకు నిదర్శనమని, ఢిల్లీనుంచి గల్లీ వరకు కాంగ్రెస్ పార్టీలోని నాయకులు ఒకే విధంగా ఉంటారని ఆయన అన్నారు. అధికారం కోసం అబద్దాలు ఆడే సీఎం రేవంత్‌రెడ్డిని తలదన్నే విధంగా మంథని ఎమ్మెల్యే వ్యవహరిస్తున్నారని ఆయన ఎద్దేవా చేశారు. ఆనాడు తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండు రోజుల్లోనే ఇసుక లారీలను బంద్ చేయిస్తానని మాట ఇచ్చారని, అంతేకాకుండా నియోజకవర్గంలోని తాత ముత్తాతల సొత్తు అయిన ఇసుకను ఇతర ప్రాంతాలకు తరలించుకుపోతున్నారని మాట్లాడిన మంథని ఎమ్మెల్యే ఈనాడు ఇసుక తరలింపుపై ఎందుకు స్పందించడం లేదన్నారు. మంథని ఎమ్మెల్యే అధికారంలో ఉన్నప్పుడు ఒక మాట,



అధికారంలో లేనప్పుడు ఒక మాట మాట్లాడుతూ ఊసరవెల్లిని తలపిస్తున్నాడని అన్నారు. అంతేకాకుండా ఇది వరకు ఉదయం ఆరు గంటల నుంచి సాయంత్రం ఆరు గంటల వరకు మాత్రమే ఇసుక రవాణాకు అనుమతులు ఉండేవని, కానీ ప్రస్తుతం 24గంటల ఇసుక పాలసీని తీసుకువచ్చారని, ఈ పాలసీ వెనుక ఉన్న ఆంతర్యం ఏమిటో ప్రజలు గమనించాలన్నారు. పెద్దపల్లి ఎమ్మెల్యే ఇతర ప్రాంతాలకు ఇసుక తరలించకుండా అడ్డుకున్నాడని, పెద్దపల్లి ప్రాంతం నుంచి ఇసుక లారీలు వెళ్లడం లేదని, అలాగే భూపాలపల్లి ఎమ్మెల్యే సైతం ఇసుక లారీలను బంద్ చేయించాడని ఆయన గుర్తు చేశాడు. పెద్దపల్లి ఎమ్మెల్యేకు ఉన్న ఆలోచన మంథని ఎమ్మెల్యేకు లేదా అని ఆయన ప్రశ్నించారు. పెద్దపల్లి ఎమ్మెల్యే అక్కడి ప్రజల గురించి ఆలోచన చేస్తే మంత్రిగా మంథని ప్రజల గురించి మంథని ఎమ్మెల్యే ఎందుకు ఆలోచన చేయడం లేదన్నారు. ఆనాడు అక్రమంగా ఇసుక లారీలు తరలిపోతున్నాయని గగ్గోలు చేశారని, కానీ ఈనాడు వందల లారీలు ఎలాంటి పర్మిట్లు లేకుండా ఇసుకను తరలిస్తున్నాయని ఆయన అన్నారు. ఒక చదువుకున్న వ్యక్తిగా ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలనే ఆలోచన మంథని ఎమ్మెల్యేకు ఎందుకు రావడం లేదన్నారు. కేవలం ఎన్నికలు వస్తే నోట్ల సంచులు తీసుకువస్తే ఓట్లు పడుతాయని మంథని ఎమ్మెల్యే భావిస్తున్నాడని, ప్రజలంటే భయం లేదన్నారు. 40ఏండ్లు ఓట్లు వేసి అధికారం ఇచ్చిన మంథని ప్రజల గురించి ఆలోచన చేయడం లేదని ఆయన విమర్శించారు. ఇప్పటికైనా మంథని ఎమ్మెల్యే ప్రజలకు ఇచ్చిన మాటలకు సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ఏగోలపు శంకర్ గౌడ్, తగరం శంకర్ లాల్, కాయిత సమ్మయ్య, బెల్లంకొండ ప్రకాశ్ రెడ్డి, పెగడ శ్రీనివాస్, వేల్పుల గట్టయ్య, మాచిడి రాజు గౌడ్, పుప్పాల తిరుపతి, ఓదెలు తదితరులు పాల్గొన్నారు.

# యూత్ సభ్యులకు నూతన వాలీబాల్ కిట్ అందజేత

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్పూర్ మండలం సుభాష్ నగర్ యూత్ ఆధ్వర్యంలో యూత్ సభ్యులకు నూతన వాలీబాల్ కిట్‌ను పలువురు అంద చేశారు. ప్రభుత్వ పాఠశాల స్థలంలో పునః ప్రారంభించే వాలీబాల్ ఆట కోసం, యువకులలో క్రీడా స్ఫూర్తిని పెంచేందుకు, ప్రముఖ వ్యాపారవేత్త కోలేటి సూర్యకళ-సత్తయ్య ఆర్థిక సహాయంతో యూత్ సభ్యులకు కొత్త వాలీబాల్ కిట్‌ను అందించడం జరిగింది. ఆర్థిక సహాయం అందించిన వారికి సుభాష్ నగర్ యూత్ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.

# ఆర్థిక సహాయం అందజేత

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం కలవచర్ల గ్రామానికి చెందిన ఒంటరి మహిళా భవన నిర్మాణ కార్మికురాలు పద్మ ఆరోగ్య పరమైన సమస్యలు ఉన్నాయని సంఘం నాయకులను ఆశ్రయించగా హాస్పిటల్ ఖర్చుల నిమిత్తం కార్మిక నాయకుల సహాయంతో రూ.4000/- ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు చిలువేరు స్వామి, ఎస్కే షరీఫ్, కుసుమ సురేష్, మాటేటి మధునయ్య, బైరి శంకర్, పిల్లి మల్లయ్య, అందించారు.

# విద్యుత్ సౌధ ముట్టడికి పిలుపునిచ్చిన ఆర్టిజన్ జేఏసీ

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



తమ న్యాయపరమైన హక్కుల సాధన కోసం ఆర్టిజన్ జేఏసీ ఆధ్వర్యంలో ఈనెల 20న విద్యుత్ సౌధ ముట్టడికి పిలుపునిచ్చారు. ఈమేరకు శనివారం పెద్దపల్లి ఎస్ ఈ కార్యాలయం వద్ద ముట్టడి పోస్టర్లు ఆవిష్కరించారు. జిల్లా నుండి ఆర్టిజన్లు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టివిఏసీ జె ఏ సి పెద్దపల్లి ఛైర్మన్ మల్ల కిషన్ రెడ్డి, కో ఛైర్మన్ ఎల్లయ్య, వై. రమేష్, బి. శ్రీనివాస్, తిరుపతి, పూసల రాజ్ కుమార్, ఈర్ల సదయ్య, దుడపాక ఓదెలు, వేణుగోపాల్, ట్రాన్స్కో రమేష్, రవి, నిరంజన్ పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరానికి భారీ స్పందన

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



జమాతే ఇస్లామీ హింద్, పెద్దపల్లి యూనిట్ ఆధ్వర్యంలో శనివారం ఫారాన్ కాంప్లెక్స్‌లో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి భారీ స్పందన లభించిందని పెద్దపల్లి పట్టణ అధ్యక్షులు అబ్దుల్ హై జావీద్ అన్నారు. లయన్స్ క్లబ్ విజన్ కేర్ వ్యవస్థాపక అధ్యక్షులు పూదరి దత్తాగౌడ్ సహకారంతో ఫార్చ్యున్ మెడ్ కేర్ ఆసుపత్రి, న్యూ పల్స్ ఆసుపత్రి, శరత్ మ్యాక్సీ విజన్ వారి సౌజన్యం నిర్వహించామన్నారు. కార్డియాలజిస్ట్ (హృదయ సంబంధిత చికిత్స) విభాగంలో 152 మంది పరీక్షలు, జనరల్ మెడిసిన్ (సాధారణ ఆరోగ్య సమస్యలు) విభాగంలో 123 మందికి ఆర్థోపెడిషియన్ (ఎముకలు & కీళ్ల సమస్యలు) విభాగంలో 52 మందికి కంటి పరీక్షలు 134 మందికి డెంటల్ సర్జన్ (పళ్ళ & నోటి సంబంధిత చికిత్స) విభాగంలో 67 మందికి, పీడియాట్రీషియన్ (శిశువుల & పిల్లల ఆరోగ్య సేవలు) విభాగంలో 54 మందికి గైనకాలజిస్ట్ (మహిళల ఆరోగ్య సేవలు) విభాగం లో 72 మందికి మొత్తం సుమారు 450 మందికి పరీక్షలు చేసి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు పాల్గొని డాక్టర్ల బృందానికి శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ గోపగోని సారయ్య గౌడ్, సయ్యద్ మస్రత్, మొహమ్మద్ ఖలీమోద్దీన్, జావీద్ అలీ అజ్జు, డాక్టర్ల బృందం డా. జునైద్ పిల్లల వైద్య నిపుణులు, డా. రుహి, డా. ఫహద్, డా. రాజ్ కుమార్, ఫార్ట్యూన్ మెడ్ కేర్ ఆసుపత్రి క్యాంపు ఇంచార్జి గజవెల్లి గణేష్ పాల్గొన్నారు.

# ప్రధానోపాధ్యాయుని సేవలు మరవలేనివి

## - మండల విద్యాధికారి సిరిమల్ల మహేష్

**సూర్య, కాల్వ శ్రీరాంపూర్**



గంగారం ఉన్నత పాఠశాలకు ప్రధానోపాధ్యాయులుగా కూరెళ్ళ మల్లారెడ్డి చేసిన సేవలు మరువలేనివని కాల్వ శ్రీరాంపూర్ మండల విద్యాధికారి సిరిమల్ల మహేష్ అన్నారు. ఇటీవల బదిలీపై వెళ్లిన కూరెళ్ళ మల్లారెడ్డి కి పాఠశాల ఆవరణలో శనివారం ఘనంగా వీడ్కోలు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారి ముఖ్యఅతిథిగా పాల్గొని వారు చేసిన సేవలను కొనియాడారు. పాఠశాల అభివృద్ధికి, విద్యార్థుల సంఖ్యను పెంచడంలో తన పాత్ర ను కొనియాడారు. పదవ తరగతి విద్యార్థులు కష్టపడి మంచి ఫలితాలు సాధించాలని కోరారు. మల్లారెడ్డి శేష జీవితం భగవంతుని ఆశీర్వాదంతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ గారు. ఏ ఏ పి సి చైర్మన్ సుమలత, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రావణ్ రెడ్డి, పి ఆర్ టి యు టి ఎస్ శ్రీరాంపూర్ మండల శాఖ అధ్యక్షులు ముంజాల హరి కృష్ణ గౌడ్, ఉపాధ్యాయ బృందం బ్రహ్మం, రజిత, స్వరూప, ఫాతిమా, పాఠశాల మాజీ చైర్మన్ గర్వందుల శ్రీనివాస్, పి ఆర్ టి యు నాయకులు తిరుపతి, మొత్కూరి నారాయణ, అంగన్వాడి కార్యకర్త సునీత , విద్యార్థులు పాల్గొన్నారు.

# నిరుద్యోగుల కోసం వచ్చాను ఆశీర్వదించండి

## - పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ

**సూర్య, మెట్‌పల్లి**

నిరుద్యోగుల సమస్యలు చూసి చలించి నిరుద్యోగుల పక్షాన నిలబడి పోరాటం చేసేందుకు ఉద్యోగ జీవితాన్ని వదులుకొని రాజకీయాల్లోకి వచ్చానని తనను ఆశీర్వదించి గెలిపించాలని ఉమ్మడి కరీంనగర్, అదిలాబాద్, మెదక్, నిజామాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ అన్నారు. శనివారం పట్టణంలోని ఎస్సారెస్పీ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని ప్రసంగించారు. ప్రసన్న హరికృష్ణ కు నిరుద్యోగుల సమస్యలు మాత్రమే కాకుండా ఉద్యోగుల సమస్యలు కూడా తెలుసునని తనను గెలిపిస్తే ఉద్యోగుల, నిరుద్యోగుల సమస్యలపై చట్టసభల్లో తన గళాన్ని వినిపిస్తానని తెలిపారు. విద్యావ్యవస్థను బలోపేతం చేసేందుకు తను ఎమ్మెల్సీ గా పోటీ చేస్తున్నానని చెప్పారు. ఉద్యోగులు అంటే ప్రభుత్వ రంగంలో పని చేసే వారు మాత్రమే కాదని ప్రైవేట్ ఉద్యోగులు కూడా ఉన్నారని వారి సమస్యలపై కూడా పోరాటం చేస్తానని తెలిపారు. ప్రభుత్వ



ఉద్యోగులు అన్నీ కార్యాలయాల్లో అణచివేయబడుతున్నారని వారి సమస్యలపై పోరాటం చేస్తానని తెలిపారు. ఎమ్మెల్సీ గా గెలిపిస్తే రానున్న విద్య సంవత్సరంలో విద్యార్థులకు కరీంనగర్ కేంద్రంగా ప్రత్యేకంగా పాఠ్యపుస్తకాలు ముద్రించి ఉచితంగా అందజేస్తామని తెలిపారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని రానున్న రోజుల్లో మహిళల పక్షాన ప్రత్యేక పోరాటం చేస్తానని తెలిపారు.పెద్దల సభలో పట్టభద్రుల సమస్యలు వినిపించేందుకు సమర్థమంతుడైన వ్యక్తి ఉంటేనే సమస్యల పై గళం విప్పుతాడని ఒక్కసారి తనకు అవకాశం ఇవ్వాలని కోరారు. ఇప్పుడు ఉన్న ఇద్దరు ఎమ్మెల్సీ అభ్యర్థులు కోట్లకు పడగలు ఎత్తిన వ్యక్తులు అని వారికి నిరుద్యోగుల, పట్టభద్రుల సమస్యలు ఏమాత్రం తెలియవని వారికి అవకాశం ఇస్తే ఏసీ రూములకు పరిమితం అవుతారు తప్ప సమస్యలపై పోరాటం చేయరని తెలిపారు. నరేందర్ రెడ్డి తన విద్యాసంస్థల్లో చదివే విద్యార్థుల తల్లిదండ్రులను, తన విద్యా సంస్థల్లో పని చేసే ఉద్యోగులను కలవడానికి సమయం ఉండదని పట్టభద్రులను ఎలా కలుస్తాడని ప్రశ్నించారు.విద్యాసంస్థల్లో ఫీజుల పేరుతో విద్యార్థుల తల్లిదండ్రులను వేధిస్తూ కోట్ల రూపాయలను సంపాదించి ఒక్క పేదవాడికి రూపాయి ఖర్చు పెట్టని వ్యక్తి సమాజ సేవ చేస్తానని వస్తున్న వ్యక్తి నమ్మవద్దని తనకు అవకాశం ఇచ్చి పెద్దల సభకు పంపితే ఓటు వేసినందుకు పట్టభద్రులు గర్వపడేలా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్మీయ సమ్మేళనం ఆర్గనైజర్ ఐక్యూ మైండ్స్ అధినేత యాసిన్, నరేష్, సౌదల కమలాకర్, లింగంపల్లి సంజీవ్, బంగారు కాళ్ళ కిషోర్, తోగిటి అంజయ్య, తోకల సత్యనారాయణ, పుల్ల సౌజన్య, పల్లికొండ ప్రవీణ్, దోమకొండ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ దేశాలతో నేడు భారతదేశం పోటీపడుతుంది

## - దేశం ఆర్థికంగా పురోగతి సాధించాలంటే స్వదేశీ వస్తువులను కొనాలి

## - సామాజిక, సమరత వేదిక తెలంగాణ ప్రాంత సంయోజక్ అప్పాల ప్రసాద్ జి

**సూర్య, కరీంనగర్ ప్రతినిధి**

భారతదేశం పై ఎన్నో దేశాలు దాడులు చేసి, మన సంస్కృతిని నాశనం చేసిన నిలదొక్కుకుని, నేడు ప్రపంచ దేశాలతో అన్నింట పోటీ పడుతుందని, స్వదేశీ పరిజ్ఞానం, ఆలోచనలతో ముందుకెళ్తూ వికసిత్ భారత్ వైపు అడుగులు వేస్తుందని సామాజిక, సమరసత వేదిక తెలంగాణ ప్రాంత సంయోజక్ అప్పాల ప్రసాద్ జి అన్నారు. స్వదేశీ మేళా ప్రోగ్రాంలో భాగంగా శనివారం రోజున అంబేద్కర్ స్టేడియంలో ఇంటర్ విద్యార్థులతో నిర్వహించిన సెమినార్ కార్యక్రమానికి అప్పాల ప్రసాద్ జి ముఖ్య వక్తగా హాజరై మాట్లాడారు. ముఖ్యంగా జపాన్ దేశంపై అనుబాంబు దాడి జరిగినప్పుడు దేశం



పూర్తిగా నాశనం అయిపోయిందని అందరూ అనుకున్న, కొద్ది సంవత్సరాల లోనే ఆ దేశం అన్ని రంగాల్లో అమెరికాతో పోటీ పడే స్థితికి వచ్చిందన్నారు. 250 ఏళ్ల భారతదేశ సంస్కృతిని, సంపదను దోచుకున్నారన్నారు, అయినా అన్నింటినీ తట్టుకొని నిలబడిందని, ఇది భారత దేశగొప్పతనమన్నారు.స్వదేశీ మేళాలో ఏర్పాటు చేసిన స్టాల్స్ ను ప్రతి ఒక్కరు సందర్శించాలని, ఇక్కడి వస్తువులను కొనుగోలు చేసి వారికి ప్రోత్సాహం ఇవ్వాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. సభాధ్యక్షులు, స్వదేశీ మేళా కో కన్వీనర్ కళ్లెం వాసు దేవ రెడ్డి మాట్లాడుతూ భారతదేశం పరం వైభవ స్థితికి చేరుకోవడానికి ప్రతి ఒక్కరు ప్రతిజ్ఞ చేయాలన్నారు. ముఖ్యంగా దేశ భవిష్యత్తు యువత చేతిలో ఉందని, జీవితంలో రాణించే రంగాన్ని ఎన్నుకొని భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలన్నారు. అవసరానికి మించి సోషల్ మీడియాను వినియోగించవద్దన్నారు. ఇట్టి కార్యక్రమంలో స్వదేశీ జాగరణ మంచ్ కన్వీనర్ ముక్కహరీష్ బాబు,ముత్యాల జగన్ రెడ్డి, వసంత్ వ్యాలీ స్కూల్ కరస్పాండెంట్ ఇనుకొండ బుచ్చిరెడ్డి, సప్తగిరి హై స్కూల్ చైర్మన్ నగేష్ రెడ్డి పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన ప్రణవ్

**సూర్య, జమ్మికుంట రూరల్**

జమ్మికుంట మండలంలోని విలాసాగర్ గ్రామానికి చెందిన అయిత రాజ్యలక్ష్మి ఇటీవల గుండెపోటుతో మృతి చెందగా మృతురాలి కుటుంబాన్ని శనివారం కాంగ్రెస్ పార్టీ హుజూరాబాద్ నియోజకవర్గం ఇంచార్జీ వొడితల ప్రణవ్ పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్తికేయుడు రాధాకృష్ణ తల్లి రాజ్యలక్ష్మి ఇటీవల గుండెపోటుతో మృతి చెందగా శనివారం వారి నివాసానికి వెళ్లి రాజ్యలక్ష్మి చిత్రపటానికి పూల మాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం మృతురాలి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. రాజ్యలక్ష్మి మృతి ఆ కుటుంబానికి తీరని లోటని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జమ్మికుంట పట్టణ అధ్యక్షులు సుంకరి రమేష్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం, హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొల్లూరు కిరణ్, జమ్మికుంట యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు రాచపల్లి సాగర్, కాంగ్రెస్ నాయకులు రాచపల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.



## నూతనంగా ఎన్నికైన ఆటో యూనియన్ అధ్యక్షుడు

**సూర్య, వీర్నపల్లి**

వీర్నపల్లి మండల కేంద్రంలో నూతనంగా ఎన్నికైన ఆటో యూనియన్ అధ్యక్షుడు గౌడుగు సంజీవ్ మండల ఉపాధ్యక్షుడు లింబాద్రిని శనివారం శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ సభ్యులు లాకావత రాజు, భూత శ్రీనివాస్, మెరుగు మహేష్, అరవింద్, ప్రకాష్, నరసయ్య, బాబు పాల్గొన్నారు.



## పదవీ కాలం పొడిగింపు

**- ప్యాక్స్ చైర్మన్ మల్లారెడ్డి**

**సూర్య, చొప్పదండి**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల పాలక వర్గాల పదవీ కాలాన్ని మరో 6 నెలలు పొడిగించినందుకు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లి. చొప్పదండి అధ్యక్షులు వెల్మ మల్లారెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, వ్యవసాయ సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ నిర్ణయం వలన సహకార సంఘాలు రైతులకు మరో ఆరు నెలల పాటు సేవలు అందించే అవకాశం ఏర్పడిందని అన్నారు.ఈ సమయాన్ని సద్వినియోగం చేసుకుని సంఘాన్ని మరింత అభివృద్ధి పథంపై నడిపించడానికి ప్రయత్నిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా సహకార సంఘం ఉపాధ్యక్షులు ముద్దం మహేష్ గౌడ్, పాలక వర్గ సభ్యులు గుర్రం ఆనంద రెడ్డి, రెవెల్లి బాలయ్య,కళ్లెం లక్ష్మా రెడ్డి,నాంపల్లి మల్లయ్య, మంగళారపు మల్లారెడ్డి, లంబు రాజి రెడ్డి,కోస్న తిరుపతి రెడ్డి, సత్తు నర్సయ్య, బండారి కొమురయ్య, దుర్గం పద్మ పాల్గొన్నారు.

## ఘనంగా సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు

**సూర్య, వీర్నపల్లి**

వీర్నపల్లి మండలం లాల్ సింగ్ తండా గ్రామంలో గిరిజనుల ఆరాధ్య గురువు సేవాలాల్ మహారాజ్ జయంతి శనివారం ఘనంగా నిర్వహించారు.పురాతన కాలంలో ప్రబలిన ఎన్నో వ్యాధులకు సంతసేవాలాల్ మందులు తయారు చేసి ప్రజలను కాపాడారు. సేవా లాల్ బోధనలను ఆదర్శంగా తీసుకుని తాము ముందుకెళ్తున్నామని పలువురు గిరిజన నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తండా మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## శ్రీ సరస్వతీ శిశు మందిరము పాఠశాలలో అత్యాధునిక వసతులతో గ్రంథాలయము ప్రారంభం

**సూర్య, కరీంనగర్ టౌన్**



కరీంనగర్ లోని శ్రీ సరస్వతీ శిశు మందిరము అనతి కాలము లోనే సమాజములో ప్రశంసలు పొందుతూ ఉత్తమ పాఠశాలగా రూపొందుతూ ఇంటర్నేషనల్ ప్రమాణాలతో 750 మందికి పైగా విద్యార్థులతో కళకళలాడుతుంది. దక్షిణ కొరియాలోని “ మిరాయి అసెట్ ఫౌండేషన్” వారి ఆధ్వర్యంలో రూ. 11 లక్షలతో అత్యాధునిక వసతులతో గ్రంథాలయము సమకూర్చడం విశేషం. విద్యార్థులు చక్కగా చదువుకొని చక్కటి అభివృద్ధిలోపయనించి దేశానికి, సమాజానికి సేవ చేయాలని పాఠశాల ప్రబంధకారిణి కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యక్షులు బల్మూరి కరుణాకర్ రావు, కార్యదర్శి ఇంజనీర్ కోల అన్నారెడ్డి, ,మిరాయి అసెట్ ఫౌండేషన్ నుండి వాల కృష్ణ చైతన్య, డాక్టర్ చక్రవర్తుల రమణాచారి, ఎలగందుల సత్యనారాయణ, మేచినేని దేవేందర్ రావు, రాపర్తి శ్రీనివాస్, తాటి రాజేశ్వరరావు, డాక్టర్ ఎలగందుల శ్రీనివాస్, పుల్లల శ్యామ్, గట్టు శ్రీనివాస్, కొండ గంగాధర్, డాక్టర్ నాళ్ల సత్య విద్యాసాగర్ తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారని పాఠశాల ప్రధానాచార్యులు సముద్రాల రాజమౌళి తెలిపారు.

## భూలక్ష్మి, మహాలక్ష్మి-బొడ్రాయి విగ్రహ ప్రతిష్టాపన భూమి పూజ

**సూర్య, వీణవంక**

వీణవంక మండలంలోని బేతిగల్ గ్రామంలో భూలక్ష్మి, మహాలక్ష్మి - బొడ్రాయి, పోచమ్మ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో భాగంగా శనివారం భూమి పూజ కార్యక్రమం వైభవంగా జరిగింది. అర్చకులు నరసింహాచార్యులు ఆధ్వర్యంలో వేదమంత్రోచ్ఛరణల నడుమ పూజ కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగా అర్చకులు మాట్లాడుతూ వచ్చే నెల 3 నుంచి 6 వరకు భూలక్ష్మి, బొడ్రాయి కార్యక్రమాలు జరుగు తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.



## చిలుకూరు అర్చకులు రంగరాజన్ పై దాడి సరికాదు

**సూర్య, హుజురాబాద్**



చిలుకూరు బాలాజీ ఆలయ ప్రధాన అర్చకుడు రంగరాజన్ పై దాడి చేయడం సరికాదని, ఇలాంటి దాడులు సమర్థనీయం కాదని ఉమ్మడి జిల్లా మజీద్ ఈద్గా కబ్రిస్తాన్ మేనేజ్ మెంట్ కమిటీ అధ్యక్షుల అసోసియేషన్ అధ్యక్షులు ఎండి ముజాహిద్ హుస్సేన్ అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ చిలుకూరు బాలాజీ ఆలయం ప్రధాన అర్చకులు రంగరాజన్ మీద దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేసి రిమాండ్ కు పంపించాలని అన్నారు. ఆలయం ప్రధాన అర్చకులు రంగరాజన్ మీద దాడి చేసిన వీర రాఘవరెడ్డితో పాటు అతని అనుచరులను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. పోలీస్ శాఖ వెంటనే ప్రైవేట్ సైన్యం నాయకుడు వీర రాఘవరెడ్డిని అరెస్టు చేసి రిమాండ్ కు పంపించాలని అన్నారు. అర్చకుల పై దాడి సభ్య సమాజం ఖండించాలని, సిఎం రేవంత్ రెడ్డి, దేవాదాయ శాఖ మంత్రి సురేఖ వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## పీఏసీఎస్‌ల పదవీ కాలం పొడగింపు

**- సింగిల్ విండో పాలకవర్గం హర్షం**

**- సీఎం రేవంత్ రెడ్డికి, మంత్రి పొన్నం ప్రభాకర్ కు ధన్యవాదాలు తెలిపిన చైర్మన్ రమణ రెడ్డి**

**సూర్య, చిగురుమామిడి**



ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల (పీఏసీఎస్) పాలక వర్గాల పదవీ కాలాన్ని ప్రభుత్వం మరో 6నెలలు పొడగిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం పట్ల చిగురుమామిడి సింగిల్ విండో పాలకవర్గ సభ్యులు ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు.తమ పాలక వర్గాల పదవీ కాలం పొడగింపుకు నిర్ణయం తీసుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు, మరియు ఇట్టి నిర్ణయానికి ప్రత్యేక చొరవ తీసుకున్న మంత్రులు పొన్నం ప్రభాకర్ గౌడ్, దుద్దిల్ల శ్రీధర్ బాబు కు చిగురుమామిడి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. హర్షం వ్యక్తం చేసిన వారిలో అధ్యక్షులు,పాలకవర్గ సభ్యులు సింగిల్ విండో వైస్ చైర్మన్ కరివేద మహేందర్ రెడ్డి,సింగిల్ విండో డైరెక్టర్లు ముద్రకోల రాజయ్య, చిటుమల్ల శ్రీనివాస్,చాడ శ్రీధర్ రెడ్డి,బండి లక్ష్మి,తాళ్లపల్లి తిరుపతి, పోతరవేణి శ్రీనివాస్, కూతురు రవీందర్ రెడ్డి, అందె స్వామి,పేరాల లక్ష్మి,మాచమల్ల లక్ష్మిలు ఉన్నారు.

# విద్యా వ్యాపారులకు ఈ ఎన్నికలు గుణపాఠం కావాలి

## - ప్రసన్న హరికృష్ణ

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

విద్యా వ్యాపారం చేస్తు విద్యారంగాన్ని భ్రష్టు పట్టించిన వారికి ఈ ఎన్నికలు గుణపాఠం కావాలని కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పులి ప్రసన్న హరికృష్ణ అన్నారు. శనివారం ఆయన జగిత్యాల, ధర్మపురి, రాయికల్, కోరుట్ల, మేట్‌పల్లి పట్టభద్రులు ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళన ాల్లో ఆయన పాల్గోన్నారు. జగిత్యాలలో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడుతూ ఈ సారి జరుగుతున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు సామాన్య కుటుంబం నుండి వచ్చిన విద్యావేత్తకు కార్పోరేట్ స్థాయిలో విద్యాసంస్థలు ఏర్పాటు చేసి విద్యా వ్యాపారాలు చేస్తున్న వారి మధ్య జరుగుతున్నాయన్నారు. విద్యార్థుల ఊసురు పోసుకుని, వారి తల్లిదండ్రులను పీడించి వందల కోట్ల రూపాయలు, వేల కోట్ల విలువగల ఆస్తు ను సంపాధించి వాటిని కాపాడుకోవడానికే ప్రజాసేవ చేస్తామనే ముసుగు కప్పుకుని ఈ ఎన్నికల్లోకి వచ్చారని అలాంటి వారికి తగిన బుద్ధి చేప్పాలని ఆయన కోరారు. సైకిల్ మీద వెళ్లి ట్యూషన్లు చెప్పి వందల కోట్లు ఎలా సంపాధించాడో విద్యావంతులందరికి తెలిసిన విషయమైనన్నారు. ఉత్తర తెలంగాణ వ్యాప్తంగా




ప్రతి జిల్లాలో కార్పోరేట్ స్థాయిలో విద్యాసంస్థలు ఏర్పాటు చేస్తు అధిక ఫీజులు వసూలు చేస్తు విద్యార్థుల జీవితాలతో, ఉపాధ్యాయులకు, అధ్యాపకులకు చాలీచాలనీ జీతాలు ఇస్తు వారిచే వెట్టిచాకిరీ చేయించుకుంటు వారి జీవితాలతో ఆడుకుంటున్న వ్యక్తులకు ఈ ఎన్నికల్లో పట్టభద్రులు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. ఇలాంటి వ్యక్తుల వలనే విద్యావ్యాపారం అయి పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యా దూరం అయిందని హరికృష్ణ ఆవేదన వ్యక్తం చేసారు. పేద, మధ్య తరగతి విద్యార్థులకు, నిరుద్యోగులకు, పట్టభద్రులకు న్యాయం చేయాలని అసిస్టెంట్ ప్రొఫెషర్ ఉద్యోగానికి రాజీనామా చేసి ఎమ్మెల్సీ ఎన్నికల్లో నిలిచానన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణలోని పట్టభద్రులు ఉపాధి అవకాశాలు లేక, ఉద్యోగాలు రాక నిరుద్యోగులగా మిగిలిపోతుంటే స్వరాష్ట్రం వస్తే వారికి మేలుజరుగుతుందని, ఉపాధి, ఉద్యోగావకాశాలు మెరుగుపడుతాయని ఆశిస్తే అది నిరాశనే మిగిల్చిందన్నారు. ప్రత్యేక రాష్ట్రం కొంత మంది రాజకీయ నాయకులకే లాభం చేకూర్చిందని ఆయన ఆవేదన వ్యక్తం చేసారు. మేధావులైన ప్రజలు తమ ఓటుతో లబ్ధి పొందుతున్న వారికి తగిన గుణపాఠం చెప్పి గ్యారెంటిలతో మోస పూరిత వాగ్ధానాలు చేసిన పార్టీకి ఓట్లు వేసి మరో సారి మోసపోయారన్నారు. ఈ ఎన్నికలు అలా కాకుండా ఉండాలని, మోసపూరిత హామీలు ఇస్తున్న విద్యా వ్యాపారులకు బుద్ధి చేప్పే విధంగా తీర్పు ఇవ్వాలని పట్టభద్రులకు, నిరుద్యోగులకు, యువతకు ఆయన పిలుపు నిచ్చారు. మీ సమస్యల గురించి ప్రశ్నించే గొంతుకగా, సమస్యల పరిష్కరానికి కృషి చేసే వాడిగా, మీలో ఒక్కడిగా, మీ వాడిగా, మీ ఇంటి బిడ్డగా, మీ అన్నగా, తమ్ముడిగా మీ ముందుకు వచ్చిన తనకు అండగా నిలిచి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రసన్న హరికృష్ణ విజ్ఞప్తి చేసారు.

# పక్కా కార్యాచరణతో మాదక ద్రవ్యాల నియంత్రణ

**-కలెక్టర్ సందీప్ కుమార్ ఝా -డ్రగ్స్ నియంత్రణకు అవగాహన కార్యక్రమాలతోపాటు విస్తృత తనిఖీల నిర్వహించాలి**

**-మాదక ద్రవ్యాల నియంత్రణకు చేపట్టాల్సిన చర్యలపై సమీక్షించిన కలెక్టర్**

**- హాజరైన ఎస్పీ అఖిల్ మహాజన్**

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

జిల్లాలో మాదక ద్రవ్యాల నియంత్రణకు పక్కా కార్యాచరణ అమలు చేయాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలో మాదక ద్రవ్యాల, డ్రగ్స్ నియంత్రణ కోసం చేపట్టిన చర్యలపై ఎస్పీ అఖిల్ మహాజన్ తో కలిసి సంబంధిత అధికారులతో జిల్లాస్థాయి నార్కోటిక్ కంట్రోల్ సమావేశాన్ని కలెక్టర్ శనివారం నిర్వహించారు .జిల్లా నార్కోటిక్ కంట్రోల్ సమావేశంలో జిల్లాలో నమోదవుతున్న ఎన్.డి.పి.ఎస్ కేసులు, గంజాయి సాగు నివారణ చర్యలు, మాదక ద్రవ్యాల వాడకం నియంత్రణ చర్యలు, మాదక ద్రవ్యాల నివారణ కోసం శాఖల వారీగా చేపటా ల్సిన కార్యక్రమాలు, డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే నష్టాలపై విస్తృత ప్రచారం వంటి పలు అంశాలపై చర్చించారు.అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ,



రాష్ట్ర ప్రభుత్వం మాదక ద్రవ్యాలు సరఫరా చేసే వారిపై అత్యంత కఠినంగా వ్యవహరిస్తూ చర్యలు తీసుకోవాలని ఆదేశించడం జరిగిందని వివరించారు. డ్రగ్స్ నియంత్రణకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని సూచించారు.మాదక ద్రవ్యాల రవాణా, సాగు, వినియోగం నివారణకు పటిష్ట చర్యలు తీసు కోవాలని అన్నారు.మాదక ద్రవ్యాలకు బానిసైన వారిని గుర్తించి అవసరమైన చికిత్స, కౌన్సిలింగ్ అందించే విధంగా చర్యలు తీసుకోవాలనీ వైద్యారోగ్య శాఖ అధికారులకు సూచించారు. ఎస్పీ అఖిల్ మహజన్ మాట్లాడుతూ జిల్లాలో గంజాయి నియంత్రణకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టామని తెలిపారు. గంజాయి అరికట్టేందుకు విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తు న్నామని, అదే సమయంలో డ్రగ్స్, గంజాయి వల్ల కలిగే నష్టాలను విస్తృతంగా ప్రచారం చేస్తున్నామని అన్నారు.మన జిల్లాలో గంజాయి పరీక్షలు నిర్వహించేందుకు అవసరమైన కిట్లు అందుబాటులో ఉన్నాయని, డ్రంక్ %౮% డ్రైవ్ తరహాలో గంజాయి కిట్లతో తనిఖీలు చేస్తున్నామని, గంజాయి పాజిటివ్ వచ్చిన వారి నుంచి సరఫరా దారులను పట్టుకుంటున్నామని, గంజాయి రహిత జిల్లాగా సిరిసిల్ల మార్చే క్రమంలో అందరూ భాగస్వామ్యం కావాలని అన్నారు.సమావేశంలో వేములవాడ ఆర్డీవో రాజేశ్వర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి రజిత, డ్రగ్ ఇన్స్పెక్టర్ భవాని ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక రవాణాపై నిరంతరం నిఘా పెట్టాలి

**- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**- ఆర్డీవోలు, తహసీల్దార్లతో వీడియో కాన్ఫరెన్స్**

**సూర్య రాజన్న సిరిసిల్ల**



జిల్లాలో ఇసుక రవాణాపై నిరంతరం నిఘా పెట్టాలని ఆర్డీవోలు, తహసీల్దార్లను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. ఇసుక రవాణాపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి జిల్లాలోని సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు, తహసీల్దార్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలో అనుమతి ఉన్న ఇసుక రీచ్ ల నుంచి మాత్రమే తరలించాలని, వే బిల్, డ్రైవర్ కు డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరిగా ఉండాలని స్పష్టం చేశారు. అనుమతి లేకుండా వాగుల నుంచి ఇసుక తరలించకుండా నిఘా పెట్టాలని సూచించారు. ప్రభుత్వ పథకాలు, ఇతర అవసరాలకు అవసరమైన ఇసుక సకాలంలో అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు. అక్రమంగా ఇసుక తరలించే వారిపై కేసులు పెట్టాలని, ఇసుక అక్రమంగా తరలించకుండా అవసరమైన చోట కందకాలు తవ్వించాలని ఆదేశించారు.వీడియో కాన్ఫరెన్స్ లో సిరిసిల్ల ఇన్చార్జి ఆర్డీవో రాధాభాయ్, వేములవాడ ఆర్డీవో రాజేశ్వర్, తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# బంజరాల ఆరాధ్యదైవం సంత్ సేవాలాల్ మహారాజు.

**- జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్.**

**సూర్య సారంగపూర్**



బంజారా కులస్తుల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ అని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. శనివారం సారంగాపూర్ మండలంలోని ధర్మానాయక్ తండ గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ జయంతి సందర్భంగా మేరమ్మ యాడి గుడిలో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజనుల ఆరాధ్య దైవం సంతు సేవా లాల్ ను స్మరించుకోవడం అభినందనీయమన్నారు. సంతు సేవాలాల్ ఆశయాలను కొనసాగించి గిరిజనులు మరింత అభివృద్ధి చెందాలన్నారు. జగిత్యాల జిల్లా పరిషత్ మాజీ అధ్యక్షురాలు దావ వసంత మేరమ్మ యాడి సంత సేవాలాల్ విగ్రహాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో మొక్కలు నాటరు.గిరిజన తండాలను గ్రామపంచాయతీలుగా మార్చిన ఘనత తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కుతుందని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు. ఈ సంద ర్భంగా శ్రీశ్రీశ్రీ సంత సేవాలాల్ జయంతి సందర్భంగా అన్నదాన కార్య క్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో బంజారా కుల సంఘం అధ్యక్షుడు భూక్య రవి నాయక్, మాజీ సర్పంచ్ భూక్య సంతోష్ నాయక్, మాజీ ఉపసర్పంచ్ గూగులోత్ నీల రాజేష్, సారంగాపూర్ సింగిల్ విండో అధ్యక్షుడు ఎలేటి నరసింహారెడ్డి, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తేలు రాజు, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కమిటీ జగిత్యాల జిల్లా మాజీ కమిటీ సభ్యులు ఎండబెట్ల ప్రసాద్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సాంబార్ గంగాధర్, అనంతుల గంగారెడ్డి, గంగాధర్ నాయక్ తిరుపతి నాయక్, మ్యాకల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి నిరుపేదకు సొంత ఇల్లు ప్రభుత్వ లక్ష్యం

**- ఇందిరమ్మ ఇంటి పథకంలో 100% సబ్సిడీతో 5 లక్షల ఆర్థిక సాయం.**

**- ఆధార్ లింకు ద్వారా నేరుగా లబ్ధిదారుడి ఖాతాలో డబ్బు జమ - జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్**



**సూర్య జగిత్యాల ప్రతినిధి:**

జిల్లాలోని అర్హత ఉన్న నిరుపేదలకు ప్రతి ఒక్కరికి ఇల్లు నిర్మించాలని అన్నదే ప్రభుత్వ లక్ష్యమని దానికి అనుగుణంగా అధికారులు ప్రతి ఒక్కరూ విధులు నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ అన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో గృహ నిర్మాణ శాఖ అధికారులు, జిల్లాలోని ఎంపీడీవో ఏంపీఓ ఏఈ, డిఈ పంచాయతీ సెక్రటరీలతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అర్హత ఉన్న నిరుపేదలకు ప్రతి ఒక్కరికి ఇల్లు నిర్మించాలని అన్నదే ప్రభుత్వ లక్ష్యమని దానికి అనుగుణంగా ప్రతి ఒక్కరూ విధులు నిర్వర్తించాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల క్రింద ఇల్లు నిర్మించుకునే ప్రతి ఇంటికి 100% సబ్సిడీ క్రింద ప్రభుత్వం 5 లక్షల రూపాయలు అందజేస్తుందని అన్నారు. ప్రజ పాలన దరఖాస్తుల స్వీకరించబడిన వాటిని ఇందిరమ్మ యాప్ ద్వారా చేయబడిన దరఖాస్తుదారుని స్థితిగతులను తెలుపబడతాయని అర్హులైన లబ్ధిదారులకు ముందుగా గుర్తించి గ్రామసభల్లో ప్రచురితం చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 26,వ తేదీ వరకు ఎంపిక చేసిన గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల కింద ఇండ్ల నిర్మాణం కోసం మంజూరు చేయబడతాయ అన్నారు.ఇందిరమ్మ ఇండ్ల యాప్ ఉన్న అర్హత గల దరఖాస్తుదారులను ఇండ్లను గుర్తించి %=౩౩% గృహాలకు కనీసం 400 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఒక్క పడకగది హాల్ కిచెన్ టాయిలెట్స్ వంటి సౌకర్యాలతో నిర్మించబడతాయని వెల్లడించారు.
భవన నిర్మాణం ప్రభుత్వం నిర్దేశించిన పరిణామం కలిగి ఉండాలని లబ్ధిదారులకు ఇట్టి విషయాన్ని తెలియ జేయాలని, నిర్మాణాన్ని సకాలంలో పూర్తి చేసేందుకు కావాల్సిన మేస్త్రీ లు, కార్మికులకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఇండ్ల నిర్మాణం కోసం సర్వే సమయంలో ఫోటో తీసిన మార్క్ ఔట్ ఇవ్వాలని సూచించారు. దశలవారీగా లబ్ధిదారులకు చెల్లింపు నేరుగా ఆధార్ లింక్ చేయబడిన లబ్ధిదారుడి ఖాతాలో జమ చేయడం జరుగుతుంది తెలిపారు. మధ్యవర్తుల ప్రమేయం లేకుండా ఎటువంటి అవాంతరాలకు తావు లేకుండా పక్కాగా నిర్మాణ ప్రక్రియ చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గౌతమ్ రెడ్డి, డి ఆర్ డి రఘు వరుణ్, ఎంపీడీవోలు , ఎంపీ ఓలు , సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వృక్షార్చనతో జాతిపిత కెసిఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుదాం

## - మాజీ ఎమ్మెల్యే రవి శంకర్

**సూర్య బోయినపల్లి**

చొప్పదండి నియోజకవర్గం బోయినిపల్లి మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదినం సందర్భంగా స్థానిక బిఆర్ఎస్ నాయకులతో కలిసి వృక్షార్చన పోస్టర్ విడుదల చేసిన చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్. ఈ సందర్భంగా రవిశంకర్ మాట్లాడుతూ ఈ నెల ఫిబ్రవరి 17న తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పుట్టినరోజు సందర్భంగా సుంకె రవిశంకర్ మాట్లాడుతూ మాజీ రాజ్యసభ సభ్యులు జోగినిపల్లి సంతోష్ కుమార్ గ్రీన్ ఇండియా ఛాలెంజ్ కార్యక్రమంలో భాగంగా చేపట్టిన (హరిత సేన వృక్షార్చన) కార్యక్రమంలో మన తెలంగాణ తొలి



ముఖ్యమంత్రి తన జన్మదినం సందర్భంగా ఈ నెల 17వ తారీఖున ప్రతి గ్రామంలో మూడు మొక్కలు నాటలని పిలుపునిచ్చారు. కేసిఆర్ హరిత హారంతో రాష్ట్రాన్ని మంతటా మొక్కలు నాటి రాష్ట్రాన్ని పచ్చగా చూడాలని ఎంతో కృషి చేశారని వారు తెలిపారు. ఇప్పుడు కూడా వారి జన్మదినం పురస్కరించుకొని ప్రతి ఒక్కరూ మూడు మొక్కలు నాటలని నాటిన తేది 17-02-2025నా 9000365000 నంబర్‌కు వాట్సాప్ ద్వారా పంపాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు కత్తెరపాక కొండయ్య, మాజీ వైస్ ఎంపీపీ కొనుకటీ నాగయ్య, మాజీ మండల కో ఆప్షన్ సభ్యులు మహ్మద్ ఆజ్జూ,సోషల్ మీడియా కన్వీనర్ బత్తిని కమల్ గౌడ్, వివిధ గ్రామాల మాజీ సర్పంచులు చిందం రమేష్, బిఆర్ఎస్ పార్టీ మండల సీనియర్ నాయకులు గుంటి శంకర్, నిమ్మ శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ రమేష్, బోయిని రాజు,దాసరి సుధాకర్, ఎండి హైమద్ హుస్సేన్, మున్నూరు కాపు గ్రామ అధ్యక్షులు బుర్ర రాజు, దూస మధు, గుర్రం జగన్ గౌడ్, ఎడపెల్లి శ్రీరాములు వసల శ్రీనివాస్, కట్ట లింగయ్య, పొత్తూరి రాజేంద్ర ప్రసాద్, బుర్ర పూర్ణ చందు తదితరులు పాల్గొన్నారు.

## యూరియాపై అపోహ వద్దు

**సూర్య పెగడపల్లి**



ఖరీఫ్ సాగుకు అవసరమైన యూరియా కొరత ఉందంటూ చేస్తున్న ప్రచారం అపోహ మాత్రమేనని మండల కాంగ్రెస్ నాయకులు పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. మండలంలో యూరియా కొరత ఉందంటూ, రైతులు యూరియా లోడు రాగానే క్యూ లైన్ ఫోటోలు తీసి వైరల్ చేయడం సరికాదని ప్రభుత్వంపై బురద చల్లే పనులు మానుకోవాలని హితవు పలికారు. యూరియా రవాణా సౌకర్య వలన ఆలస్యం అవుతుందని గుర్తించి ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ కలెక్టర్, సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరించారని, రైతులు మూడోసారి చల్లుకొనే యూరియాను ముందుగానే స్టాకు చేసుకున్నారని, యాసంగి పంటకు అవసరమైన యూరియా రెగ్యులర్‌గా సరిపోయేంత వరకు అందజేయడం జరుగుతుందని, ప్రతిపక్షాలు చేసే మోసాలకు గురికాకుండా, మోసపోవద్దని రైతులు గుణపాఠం చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బుర్ర రాములు గౌడ్ ప్రధాన కార్యదర్శి చాట్ల విజయభాస్కర్, నాయకులు కడారి తిరుపతి, సుంకరి రవి, బొమ్మెన వినోద్, మల్యాల ఎల్లయ్య, మార్చేటి లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు

**సూర్య రుద్రంగి**



రుద్రంగి మండలం బడితండా గ్రామంతో పాటు అన్ని గిరిజన తండాల్లో గిరిజనులు ఆరాధ్యుడైన సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. సేవా లాల్ జయంతి పురస్కరించుకొని గ్రామాల్లోని సేవాలాల్ ఆలయాలను మామిడి, అరటి ఆకులతో, ప్రత్యేక అలంకరణములతో అత్యంత సుందరంగా అలంకరించారు. ఆలయ పూజార్లు జగదాంబ దేవి, సేవాలాల్ స్వామి వారికి ఉదయం 6గంటలకు వేద మంత్రాలతో, పంచామృత అభిషేకము జరిపి భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేశారు. అన్ని గ్రామాల గిరిజన నాయకులు బడితండాలోని సేవాలాల్ ఆలయం నుండి రుద్రంగి వరకు నృత్యాలు చేసుకుంటూ బైక్ ర్యాలీ నిర్వహించారు. మండలం బడితండా గ్రామంలోని సేవాలాల్ మహారాజు ఆలయంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి, రాష్ట్ర యూనియన్



కోపరేటివ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి నాయకులు దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లడుతూ గిరిజనుల అభివృద్ధి కోసం ఎన్నో త్యాగాలు చేసిన సేవా లాల్ మహారాజ్ జయం తి వేడుకలు ప్రతి ఏడు చాలా ఘనంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. సేవాలాల్ మహారాజ్ ను ఆదర్శంగా తీసుకొని ఆయన బోధించిన మార్గాలను ప్రజలు ఆచరించాలన్నారు. లంబాడి గిరిజనులు ఐకమత్యంతో ఉంటూ ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎంసీ చైర్మన్ చెలుకల తిరుపతి, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు దేగావత్ తిరుపతి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తూమ్ జలపతి నాయకులు నరహరినాయక్, మంగిలాల్, మోహన్, జక్కు వంశీ, మోహన్, గడ్డం శ్రీనివాస్ రెడ్డి, గండి నారాయణ, తర్రే లింగం, రమణయ్య, రాందాస్, భూమానాయక్, గజన్లాల్, బలరాం నాయక్‌తో పాటు గిరిజన నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్లు రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

**- ఆటో కార్మికులకు ఇన్సూరెన్స్ సర్టిఫికెట్లు అందజేత**

**- గంభీరావుపేట ఎస్సై ఎల్ శ్రీకాంత్**

**సూర్య గంభీరావుపేట**



ఆటో డ్రైవర్లు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని గంభీరావుపేట ఎస్సై ఎల్ శ్రీకాంత్ పేర్కొన్నారు. శనివారం రోజున మండలంలోని ఆటో కార్మికులను ఆదుకోవడానికి పోలీస్ శాఖ ద్వారా అభయ్ ఇన్సూరెన్స్ సర్టిఫికెట్లను ఆటో డ్రైవర్లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ ఆటో యూనియన్ అధ్యక్షులు ఇబాదుల్లా ఖాన్, ఉపాధ్యక్షుడు గుడికాడి మహేష్, శంకర్ ముజీబ్ స్వామి, రాజారాం, భూమయ్య, రమేష్, బాల బుందయ్య, రవి నాయక్, చంద్రం పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలకు దారిని ఏర్పాటు చేయాలని వినతి

**- ఎంపీడీవోకు వినతి పత్రం అందజేసిన గ్రామస్తులు**

**సూర్య గంభీరావుపేట**



గంభీరావుపేట మండలం లింగన్నపేట గ్రామంలోని బిఆర్ అంబేద్కర్ కాలనీ లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు వెళ్లడానికి 20 సంవత్స రాల నుండి ఉన్నదారిని కొందరు వ్యక్తులు గోడ కట్టి మూసేస్తున్నారని, విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని పాఠశాలకు వెళ్లడానికి రోడ్డును ఏర్పాటు చేయాలని లింగన్నపేట గ్రామస్తులు ఎంపీడీవో రాజేందర్ కుశనివారం వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బాబయ్య, రాజనర్సు, లింగం భూమయ్య, ప్రవీణ్, ఎల్లయ్య, దేవరాజు రాములు తదితరులు ఉన్నారు.

## కందికట్కూరు కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులుగా బిగుళ్ల విజయ్

**సూర్య,ఇల్లంతకుంట**

మండలంలోని కందికట్కూర్ గ్రామశాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా బిగుళ్ల విజయ్ నియమించినట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భూంపల్లి రాఘవరెడ్డి శనివారం నియమాకపు పత్రాన్ని అందజేశారు. నూతనంగా నియామకం అయిన సందర్భంగా విజయ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం తనపై నమ్మకంతో బాధ్యతయుతమైన గ్రామ శాఖ అధ్యక్ష



పదవికి నియామకం పట్ల మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్య నారాయణ, మండల నాయకులకు, పార్టీ శ్రేణులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశం లో ఏఎంసి వైస్ చైర్మన్ ఎలగందుల ప్రసాద్, మండల మున్నూరు కాపు సంఘ అధ్యక్షులు యాస తిరుపతి, మండల మహిళ కాంగ్రెస్ సభ్యురాలు జ్యోతి, కొమురయ్య తదితరులు వున్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల పైలెట్ గ్రామంలో గ్రామ సభ

**సూర్య, రాయికల్**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ఇందిరమ్మ ఇండ్లు కార్యక్రమములో భాగంగా రాయికల్ మండలములోని ధర్మాజీపేట గ్రామములో పైలెట్ ప్రాజెక్టులో భాగంగా గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఇండ్ల మంజూరు పొందిన 147 మంది లబ్ధిదారులతో మండల అధికారులు సమావేశం నిర్వహించారు. ఇట్టి ఇండ్ల నిర్మాణమునకు సంబంధించి చర్చించి,లబ్ధిదారులకు భూమి చదును చేసుకొనుటకు సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమములో ఎంపిడిఓ బి. చిరంజీవి, ఎంపీ ఓ కే సుష్మ, పంచాయతీరాజ్ ఏఈ ప్రసాద్,పంచాయతీ కార్యదర్శి రాజేందర్,గ్రామస్తులు పాల్గొన్నారు.

## వరి పంట పొలాలలో వ్యవసాయ అధికారుల పరిశీలన

**సూర్య వేములవాడ**



వేములవాడ మండలం హన్మక్కపల్లి, కాషాయపల్లి గ్రామాలలో వరి పంట పొలాలను శనివారం మండల వ్యవసాయ అధికారి సాయి కిరణ్, వ్యవసాయ విస్తరణ అధికారి రాజు పరిశీలించారు. ఈ సందర్భంగా వరిలో మొవ్వి పురుగు, అగ్గి తెగులు, జింక్ పోషక లోపాలను గుర్తించి, వాటి నివారణకు కార్తప్ హైడ్రో క్లోరైడ్ 4 జి గుళికలు 8 కేజీ ఎకరా, క్లోరాంత్రనిలిప్రోలీన్ 4జి 4కేజీ/ ఎకరా, క్లోరాంత్రనిలిప్రోలీన్ 120 ఎంఎల్/ ఎకరా పిచికారీ చేయాలని, అగ్గి తెగులు నివారణకు ట్రైసైక్లోజోలు 120 జిఎం/ ఎకరా పాముపుడా తెగులు హేక్సకనాజోలు 200 ఎంఎల్/ ఎకరా జింక్ లోపం కోసం జింక్ సల్ఫేట్ 500 గ్రాములు/ఎకరా పిచికారీ చేయాలని, వరి పొలంలో చవుడు ఉండి, ఎదుగుదల లోపిస్తే ఎన్ సి కె 19-19-19 2 కేజీ/ ఎకరా పిచికారీ చేయాలని రైతులకు సూచించారు. అనంతరం ఆన్లైన్లో పంట నమోదు చేశారు. డిజిటల్ క్రాప్ బుకింగ్, పంటల నమోదు సర్వే నెంబర్ వారిగా సంబంధిత ఏ ఈవోల ధ్వారా డిజిటల్ క్రాప్ సర్వే యాప్‌తో సర్వే జరుగుతుందని పేర్కొన్నారు. అనంతరం ఆన్లైన్లో పంట నమోదు చేశారు.

## యువత మేలుకో...

**- చెడు వ్యసనాలపై వైద్య విద్యార్థుల ఫ్లాష్ మాబ్**

**సూర్య రాజన్న సిరిసిల్ల**



యువత మేలుకో అంటూ సిరిసిల్ల ప్రభుత్వ వైద్య కళాశాల ఎంబిబిఎస్ ఫస్ట్ ఇయర్ విద్యార్థులు ప్రదర్శించిన ఫ్లాష్ మాబ్ ఆకట్టుకుంది. సిరిసిల్ల అంబేద్కర్ చౌరస్తా వద్ద శనివారం ఉదయం నిర్వహించిన ఫ్లాష్ మాబ్ ద్వారా చెడు వ్యసనాల వల్ల యువత నష్టపోతున్న వైనాన్ని సాంస్కృతిక కార్యక్రమాలతో ప్రదర్శించారు. ఈ సందర్భంగా యువత చెడు వ్యసనాలకు వెళ్లకుండా మంచి మార్గంలో వెళ్తూ ఉన్నత శిఖరాలు చేరుకోవాలని అందరికీ స్ఫూర్తినిచ్చారు. కార్యక్రమంలో వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బైరి లక్ష్మీనారాయణ, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ అరుణ్, గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ సూపరిండెంట్ డాక్టర్ లక్ష్మీనారాయణ, డిప్యూటీ సూపరిండెంట్ డాక్టర్ చీకోటి సంతోష్ కుమార్, సీనియర్ ప్రొఫెసర్ డాక్టర్ నాగార్జున చక్రవర్తి, ఎంబిబిఎస్ ఫస్ట్ ఇయర్ సెకండియర్ స్టూడెంట్స్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి సిరిసిల్ల టౌన్ సీఐ కృష్ణ ముఖ్య అతిథిగా హాజరై, విద్యార్థులను



అభినందించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి సహకరించిన ఎస్పీ అఖిల్ మహాజన్, ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది, డీపీఆర్ఓ, మీడియా మిత్రులకు నిర్వహకులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఘన సన్మానం

**సూర్య చందుర్తి**



చందుర్తి మండల కేంద్రంలోని స్థానిక ఉమ్మడి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నూత నంగా నియమితులైన రాజన్న సిరిసిల్ల జిల్లా టీయూడబ్ల్యూజే హెచ్ 143 అధ్యక్షులు లాయక్ పాషాను చందుర్తి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు లింగాల లింగయ్య ప్రెస్ క్లబ్ కార్యవర్గంతో కలిసి శనివారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రాన్ మీడియా రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి మొహమ్మద్ అజీమ్, చందుర్తి ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు గొట్టి మనోహర్, ఉపాధ్యక్షులు ఏనుగుల కృష్ణ,ప్రధాన కార్యదర్శి రాజూరి విష్ణు, సంయుక్త కార్యదర్శి, బొట్లవారి శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ మేడిశెట్టి మధు, సభ్యులు రాజూరి సద్గుణ చారి, గంగాధర్, కార్తీక్‌లు పాల్గొన్నారు.

# రవాణాకు అనుగుణంగా బొగ్గు నిల్వలు అందుబాటులో ఉంచాలి

## - బొగ్గు రవాణా ను పెంచాలి - డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి.సూర్యనారాయణ

**సూర్య, సెంటినరీ కాలనీ**

రవాణాకు అనుగుణంగా బొగ్గు నిల్వలు అందుబాటులో ఉంచాలని డైరెక్టర్(ఆపరేషన్స్) ఎల్.వి.సూర్య నారాయణ అన్నారు. ఆర్జీ–2 ఏరియా ఓసీపీ–3 ప్రాజెక్ట్ సిహెచ్.పి బొగ్గు రవాణా పై డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి.సూర్య నారాయణ రైల్వే అధికారులతో కలిసి సమీక్షించారు. ఓసీపీ–3 ప్రాజెక్ట్ సి హెచ్ పి నుండి రవాణా అవుతున్న బొగ్గు నిల్వలపై అధికారులతో చర్చించి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరాం ఆదేశాల మేరకు సిహెచ్పి నుండి



రైల్వే రేకుల రవాణాను పెంచేందుకు రైల్వే అధికారులతో మాట్లాడారు. అనంతరం బంకర్స్, సిహెచ్ పిలో ఉన్న బొగ్గు నిల్వలను అధికారులతో కలిసి పరిశీలించారు. రవాణాకు అనుగుణంగా బొగ్గు నిల్వలు అందుబాటులో ఉండే విధంగా చూడాలని అధికారులను ఆదేశించారు. అలాగే డైరెక్టర్ (ఆపరేషన్స్) గా పదవి బాధ్యతలు స్వీకరించి మొదటి సరిగా ఓసీపీ–3 సిహెచ్.పి కి వచ్చిన ఎల్.వి.సూర్య నారాయణ ని అధికారులు శాలువాతో సన్మానించి బొకే అందజేశారు. ఈ కార్యక్రమములో సౌత్ సెంట్రల్ రైల్వే ఎజిఎం జి.సుచరిత రెడ్డి, ఏఓ రాజీష్ మీనా, అఫిషియేటింగ్ జీఎం సుంకరి మధుసూదన్, ఏరియా ఇంజనీర్ నరసింహారావు, సిహెచ్ పి ఇంచార్జ్ సదానందం తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా రెడ్డి సంక్షేమ సంఘం నూతన కార్యవర్గ ఎన్నిక

**సూర్య సిరిసిల్ల టౌన్**

రాజన్న సిరిసిల్ల జిల్లా రెడ్డి సంక్షేమ సంఘం నూతన కార్యవర్గ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించారు.జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు గా గుండారపు కృష్ణారెడ్డి,నల్ల నాగిరెడ్డిలు ఎన్నికయ్యారు.రాజన్న సిరిసిల్ల జిల్లా రెడ్డి సంక్షేమ సంఘం జిల్లా ఎన్నికల్లో 9 మంది కార్యవర్గం సభ్యులను ఎన్నుకున్నారు. జిల్లా కోరు కమిటీ సూచనల మేరకు నూతన అధ్యక్షులుగా ఎన్నికైన గుండారపు కృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి నల్ల నాగిరెడ్డి ఆధ్వర్యంలో జిల్లాలోని అన్ని మండ





లాలకు సముచిత స్థానం కల్పించాలనే ఉద్దేశంతో మరికొంతమందిని నామినేట్ చేస్తూ నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు.రెడ్డి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులుగా గుండారపు కృష్ణారెడ్డి,ప్రధాన కార్యదర్శిగా నల్ల నాగిరెడ్డి,ఉపాధ్యక్షులుగా మహిళా విభాగంలో మడుపు ప్రమోదరడ్డి, ఉపాధ్యక్షులు పురుషుల విభాగంలో ఎగుమామిడి కృష్ణారెడ్డి, నరెడ్ల రాఘవరెడ్డి కూతురు వెంకట్ రెడ్డి,డబ్బు తిరుపతి రెడ్డి,గడ్డమీది ప్రసాద్ రెడ్డి, గుల్లపల్లి నరసింహారెడ్డి,లక్కిరెడ్డి కమలాకర్ రెడ్డిలు నియామకమయ్యారు.సంయుక్త కార్యదర్శి మహిళా విభాగంలో దుంద్ర జలజా రెడ్డి, పురుషుల విభాగంలో ముసుకు తిరుపతిరెడ్డి, ఏమిరెడ్డి కనక రెడ్డి,జువ్వెంతుల లక్ష్మారెడ్డి,మంద బాల్ రడ్డి, కోశాధికారిగా ఎద్మల హనుమంత రెడ్డి,ఆర్గనైజింగ్ సెక్రటరీ మహిళా విభాగంలో బీమా నీలిమారెడ్డి తదితర విభాగాలలో ఎన్నుకున్నట్లు ప్రకటించారు. తమ ఎన్నికకు సహకరించిన వారందరికీ రాజన్న సిరిసిల్ల జిల్లా రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షుడు గుండారపు కృష్ణారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.



## గిరిజనుల ఆరాధ్య దైవం సేవాలాల్

### - పెగడపల్లి తహసిల్దార్ బి రవీందర్ నాయక్

**సూర్య పెగడపల్లి**



గిరిజనుల ఆరాధ్య దైవం సంతు సేవాలాల్ మహారాజని తహసిల్దార్ బి రవీందర్ నాయక్ పేర్కొన్నారు. మండలంలోని రాజారాంపల్లి, ఏడు మోట్లపల్లి తండాలలో బంజారాలు (లంబాడి) సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఉత్సవాల్లో పాల్గొన్న తహసిల్దార్ మాట్లాడుతూ సేవాలాల్ గిరిజనులకు చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఈ సందర్భంగా గిరిజనుల ఆరాధ్య దైవమైన సంతు సేవాలాల్ మహారాజ్ జయంతి పురస్కరించుకుని మహిళల పెద్ద ఎత్తున నృత్యాలు చేస్తూ, నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. తమ పాడిపంట పిల్లాపాపల చల్లగా ఉండాలని వేడుకున్నారు. సహపంక్తి భోజనాలు చేశారు ఈ కార్యక్రమంలో గిరిజన నాయకులు మాజీ సర్పంచ్ ఇస్లావత్ రవి నాయక్, అజ్మీర అంజి నాయక్, తిరుపతి నాయక్, తార్య నాయక్ రాజేష్ నాయక్, శేఖర్ నాయక్, అజ్మీర హరిలాల్, రాములు నాయక్ బాలు నాయక్, సామా నాయక్, నరేష్ నాయక్, రాజేందర్ నాయక్, బక్కా నాయక్, శ్రీనివాస్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బుర్ర రాములు గౌడ్, నాయకులు కడారి తిరుపతి, చెట్ల కిషన్, తోట మల్లేశం, మందపల్లి అంజయ్య, మిట్టపల్లి రాజేందర్ రెడ్డి, మంద శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ యువజన సంఘానికి కుర్చీల వితరణ

**సూర్య, ఇల్లంతకుంట**

మండలంలోని పెద్దలింగాపూర్ గ్రామంలోని అంబేద్కర్ యువజన సంఘంకు అదే గ్రామానికి చెంది న కేతిరెడ్డి నవీన్ కుమార్ రెడ్డి తనవంతు సహాయంగా కుర్చీలను వితరణగా శనివారం అందజేశారు.సంఘం అభివృద్ధికి పాటుపడుతూ ఒక మ్యాట్ 16 కుర్చీలు,రెండు ఫ్యాన్‌లను సంఘ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంఘం అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తానని నూతనంగా ఎన్నిక కాబడిన డా.బిఆర్ అంబేద్కర్ యువజన సంఘం కమిటీ అధ్యక్షులు పసుల నరేష్‌ని సన్మానించి సంఘ సభ్యులకు అభినందనలు తెలిపారు.అనంతరం సంఘ సభ్యులు నవీన్ రెడ్డిని శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.

## కాటమయ్య రక్షణ కవచ్ పై అవగాహన

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం చందనాపూర్ ఎల్లమ్మ గుడి వద్ద శనివారం చందనాపూర్, జల్లారం, నాగారం, సింగిరెడ్డిపల్లి, కన్నాల గ్రామాల కల్లుగీత కార్మికులకు మంథని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్, బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కాటమయ్య రక్షణ కవచ్ కిట్టు ఉపయోగాలపై అవగాహన కల్పించి శిక్షణ అందించారు. కాటమయ్య రక్షణ కవచ్ కిట్టును ఉపయోగించి గీత వృత్తిలో భాగంగా తాడిచెట్టు పై నుండి పడి శాశ్వత అంగవైకల్యం లేదా మరణించడం లాంటి ప్రమాదాలు జరగకుండా కాటమయ్య రక్షణ కవచ్ ఎంతో ఉపయోగపడుతుందని ఎస్సై సాయి కుమార్ వివరించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది రాజేందర్, రఘురాం, శ్రీనివాస్, ట్రైనర్స్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల బిజెపి బూత్ స్థాయి సమావేశం

**సూర్య కోరుట్ల రూరల్**



భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో కోరుట్ల నియోజకవర్గం గ్రాడ్యుయేట్ మరియు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ బూత్ ఇంచార్జ్ వర్క్ షాప్ కార్యక్రమంలో పాల్గొని దిశా నిర్దేశం చేసిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోరుట్ల నియోజకవర్గ గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ప్రబారి బోగ శ్రావణి, ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు, గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ జిల్లా ఇంచార్జ్ అయ్యన్న భూమన్న గారు, కోరుట్ల నియోజకవర్గం గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఇంచార్జ్ ధోనికెల నవీన్, జిల్లా కార్యాలయ కార్యదర్శి జుంబర్తి దివాకర్, కోరుట్ల మండల అధ్యక్షుడు పంచరి విజయ్, జిల్లా మరియు మండల పదాధికారులు, ఇన్చార్జీలు తదితరులు పాల్గొన్నారు.

## నంబర్ ప్లేట్ లేకుంటే కఠిన చర్యలు

**సూర్య వీర్నపల్లి**

వీర్నపల్లి మండలంలోని పలు గ్రామాల్లో నంబరు ప్లేట్లు లేని వాహనాలపై ఎస్ఐ ఎల్లయ్య గౌడ్ శనివారం స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. పోలీస్టేషన్ పరిధిలోని ముఖ్య కూడలిలో మొత్తం (2) ట్రాక్టర్, ట్రాలీ, 5 ఇతర వాహనాలను గుర్తించినట్లు తెలిపారు.

## కంపు కొడుతున్న మురికి కాలువ

**సూర్య జగిత్యాల అర్బన్**



జగిత్యాల పట్టణంలోని గంజి స్ట్రీట్ లో గల ప్రధాన మురికి కాలువ దుర్వాసన వెదజల్లుతుండడంతో ఆ కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ మురికి కాలువను శుభ్రపరచకపోవడంతో దుర్వాసనతో పాటు సాయంత్రం నాలుగు అయిందంటే దోమలు స్వైర విహారం చేస్తున్నాయని ఆ కాలనీవాసులు వాపోతున్నారు. పలుమార్లు మున్సిపల్ అధికారులకు విన్నవించుకున్న ఎవరు పట్టించుకోవడంలేదని ఆ కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మునిసిపల్ పాలన ముగిసి, స్పెషల్ ఆఫీసర్ పాలన వచ్చి పక్షం రోజులు అవుతున్న మురికి కాలువ పరిస్థితి పట్టించుకునే నాథుడే లేదని కాలనీవాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి తక్షణమే ప్రధాన మురికి కాలువను శుభ్రపరచాలని ఆ కాలువ కాలనీవాసులు మున్సిపల్ అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

## మహిళా ఉద్యోగులకు మార్షల్ ఆర్ట్స్‌లో అవగాహన

**సూర్య-గోదావరిఖని**



ఇక్కడి సింగరేణి సంస్థ జిడికె–11 వ బొగ్గు గనిలో పనిచేస్తున్న మహిళ ఉద్యోగులకు కరాటే వంటి మార్షల్ ఆర్ట్స్‌లో అవగాహన కల్పించే కార్యక్రమానికి ఏరియా జనరల్ మేనేజర్ డి.లలిత్ కుమార్ శ్రీకారం చెప్పారు. ఇందులో భాగంగా శనివారం గని ఆవరణలో జరిగిన అవగాహన కార్యక్రమానికి ఎస్ఓటు జిఎం గోపాల్ సింగ్ హాజరై మహిళా ఉద్యోగులతో మాట్లాడారు. కరాటే వంటి మార్షల్ ఆర్ట్స్‌లో శిక్షణ పొందడం ద్వారా ఆత్మరక్షణకు, ఫిట్‌నెస్‌కు, క్రమశిక్షణకు దోహదపడతాయని వివరించారు. అంతేకాకుండా ఆరోగ్యంగా ఉండటంతోపాటు సమర్థవంతంగా విధులను నిర్వర్తించేందుకు కూడా సహాయపడుతుందని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో గ్రూప్ ఏజెంట్ చిలుక శ్రీనివాస్, ఎన్విరాన్ మెంట్ అధికారి ఆంజనేయ ప్రసాద్, మేనేజర్ బి.మల్లేశం, సేఫ్టి అధికారి మెరుపురి మల్లేష్ , ఫిట్ సెక్రటరి సుదముల రాజు, సంక్షేమ అధికారి రవీందర్, కరాటే మాస్టర్లు రాజేశం, రాములు పాల్గొన్నారు.

## సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 286 జయంతి ఉత్సవాలు

**సూర్య,రాయికల్**



రాయికల్ మండలం లోని మంగ్య నాయక్ తండా గ్రామపంచాయతీ పరిధిలోని లోక్య నాయక్ తండాలో సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 286 జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సంతు సేవాలాల్ చేసిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో తండా పెద్ద మనిషి భూక్య అర్జున్ నాయక్,కారోబార్ లావుడ్య కేవుద్య,దావు అజ్మీరా, మంగ్య నాయక్ తండా వాసులు సునావత్ బలరాం నాయక్, భుక్య శంకర్ నాయక్, మలోత్ రాజు నాయక్, అజ్మీర భూమా నాయక్, భూక్యా భిక్య నాయక్, లావుడ్య భూమా నాయక్,మాలోత్ బాపు రావు నాయక్, మాలోత్ నాగరాజు, సునావత్ తిరుపతి,రాజు నాయక్,భరత్ నాయక్,కళ్యాణ్,వంశి,రాజెశ్,రమేష్, చిన్ను తిరుపతి పాల్గొన్నారు.

## రాష్ట్ర పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కి సన్మానం

**సూర్య, సెంటినరీ కాలనీ**



తెలంగాణ రాష్ట్ర పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌ని హైదరాబాద్ లోని ఐటీ మినిస్టర్ దుద్దిళ్ల శ్రీధర్ బాబు క్యాంపు కార్యాలయంలో రామగిరి మండల మాజీ ఎంపిపి ఆరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు. శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు.

## విద్యార్థులు ఏఐ టెక్నాలజీని అందిపుచ్చుకోవాలి

**సూర్య- కోరుట్ల**



ప్రపంచ ప్రఖ్యాత సాఫ్ట్వేర్ దిగ్గజ సంస్థ ఐబీఎం ఇంటర్నేషనల్ బిజినెస్ మెషిన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో కోరుట్లలోని రామకృష్ణ డిగ్రీ పీజీ కళాశాలలో చదువుతున్న డిగ్రీ సెకండ్ ఇయర్ ఫైనల్ ఇయర్ విద్యార్థులకు ఏఐ టెక్నా లజీ గురించి రెండు రోజుల వర్క్ షాప్ నిర్వహిం చడం జరిగింది.ఏఐ టెక్నాలజీలో వాడే వివిధ మాడ్యూల్స్ గురించి విద్యా ర్థులకు వివరించారు. విద్యార్థులకు ఐబీఎం సర్టిఫికెట్స్ కూడా ప్రధానం చేయడం జరిగింది. కళా శాల కరస్పాండెంట్ యాద రామకృష్ణ మాట్లా డుతూ భవిష్యత్తులో ఏఐ టెక్నాలజీ నేర్చుకున్న విద్యార్థులకు ఎన్నో విద్య, ఉద్యోగ అవకాశాలు వస్తాయని పేర్కొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో వ్యక్తి ముఖ్యం కాదు కాంగ్రెస్ పార్టీ ముఖ్యం

## - పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఉట్కూరి నరేందర్ రెడ్డి

**సూర్య గంగాధర**

రానున్న పట్టభద్రుల ఎన్నికల్లో వ్యక్తి ముఖ్యం కాదు కాంగ్రెస్ ముఖ్యం అన్నారు. చొప్పదండి శాసనసభ స్థాయిలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడారు. ఈ ప్రాంతం బిడ్డను ఎమ్మెల్సీ గా గెలిపించాలన్నారు. వచ్చే స్థానిక ఎన్నికలకు సెమీ ఫైనల్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ ముఖ్యం వ్యక్తి ముఖ్యం కాదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చాక 50వేల ఉద్యోగాలు భర్తీ చేసింది అన్నారు. యువత స్టడీ సర్కిల్ లో చదువడం ముఖ్యమంత్రి చొరవ నేనని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగస్తులకు జీతాలు 1వ తేదీన వస్తున్నాయన్నారు. 30వేల మందికి ప్రమోషన్ లు 24సంవత్సరాలకు వచ్చిందని సంతోషం వ్యక్తం చేస్తుందన్నారు. అల్ ఫోర్స్ లో



5వేల ఉద్యోగులు ఉన్నారని వారంతా పేదవారన్నారు. విద్య, ఉద్యోగాలు తన ఆధ్వర్యంలో కల్పించి ఉపాధి కల్పించినట్లు తెలిపారు. ప్రభుత్వ పతకాలతో అందరు సంతోషం గా ఉన్నారన్నారు. గత ప్రభుత్వాలు ఒక్క ఇంజనీర్ర్ప కాలేజీ ఇవ్వలేదన్నారు. కాంగ్రెస్పు అధికారం లోకి వచ్చాక ఇంజనీరు, లా కాలేజీలు ఏర్పాటు చేసిందనారు. బీజేపీ, బిస్పి లు నామమాత్రపు పార్టీ న్నారు. అన్ని వర్గాల ప్రజలకు మండలానికి ఇంటిగ్రెటెడ్ స్కూల్ ఏర్పాటు చేస్తున్న ఘనత కాంగ్రెస్ పార్టీ ది అన్నారు. నెగటివ్, పోసిటివ్ అవుతుందన్నారు. తనపై గిట్టని వారు దుష్ప్రచారం చేస్తున్నారు అన్నారు. బీజేపీ ముఖ్యమా.. రూలింగ్ కాంగ్రెస్ ముఖ్యమా అన్నారు. ప్రశ్నించే గొంతు కాదు వారధి కావాలి. అన్నారు బిస్పి కులం పేరుతొ ఉన్నాడు రెండు బి లకు గుణపాఠం ఇచ్చారు అన్ని సహాయం చేసింది నేనే నరేందర్ రెడ్డికి సాటిలేరు పేద ఉద్యోగస్తులు ఉన్నారు. మిగితా వారికి అర్హత లేదు. గూగుల్ పే లు కాదు. మంచితనం కొద్దీ ఓట్లు వేయాలన్నారు డీసీసీ చైర్మన్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు పులి ఆంజనేయులు గౌడ్, సర్పంచ్ల సంఘం గౌరవాధ్యక్షులు అంజని ప్రసాద్, ఆరు మండలాల అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## భవన నిర్మాణ కార్మిక సమైక్య సంఘం గ్రామ కమిటీ ఏర్పాటు

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం కలవచర్ల గ్రామంలో భవన నిర్మాణ కార్మిక సమైక్య సంఘం కార్యాలయంలో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు చిలువేరు స్వామి, రామగిరి మండల అధ్యక్షులు తొగరి చంద్రయ్య హాజరైనారు. ఈ సమావేశంలో పలు సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు చిలువేరు స్వామి మాట్లాడుతూ.. సంఘం బలోపేతానికి కార్మికులు, కార్మిక నాయకులు, సహకరించాలన్నారు. గ్రామ కమిటీ తోనే సంఘం బలోపేతం జరుగుతుందన్నారు. అనంతరం నూతన గ్రామ కమిటీని కార్మికుల సమక్షంలో ఏకగ్రీవంగా ఆమోదించడం జరిగింది. అధ్యక్షులుగా ఎస్.కె షరీఫ్, ఉపాధ్యక్షులుగా బైరి శంకర్, జనరల్ సెక్రటరీగా కుసుమ సురేష్, కోశాధికారిగా వెంగలి రాములు, గౌరవ అధ్యక్షులుగా పిల్లి మల్లయ్య ను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు మధునయ్య, రాజయ్య, మల్లయ్య, ప్రభాకర్, సంతోష్, అంజయ్య, తిరుపతి, సమ్మయ్య, సారయ్య, రాయమల్లు, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## పదవీ కాలం పొడిగింపుతో మరో 6నెలలు సేవ చేసేందుకు అవకాశం

### - ప్యాక్స్ చైర్మన్ మల్లారెడ్డి

**సూర్య, చొప్పదండి**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల పాలక వర్గాల పదవీ కాలాన్ని మరో 6 నెలలు పొడిగించినందుకు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లి .చొప్పదండి అధ్యక్షులు వెల్మ మల్లారెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, వ్యవసాయ సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు లకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ నిర్ణయం వలన సహకార సంఘాలు రైతులకు మరో ఆరు నెలల పాటు సేవలు అందించే అవకాశం ఏర్పడిందని అన్నారు. ఈ సమయాన్ని సద్వినియోగం చేసుకుని సంఘాన్ని మరింత అభివృద్ధి పథంపై నడిపించడానికి ప్రయత్నిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా సహకార సంఘం ఉపాధ్యక్షులు ముద్దం మహేష్ గౌడ్, పాలక వర్గ సభ్యులు గుర్రం ఆనంద రెడ్డి, రెవెల్లి బాలయ్య, కళ్లెం లక్ష్మా రెడ్డి, నాంపల్లి మల్లయ్య, మంగళారపు మల్లారెడ్డి, లంబు రాజి రెడ్డి, కోన్న తిరుపతి రెడ్డి, సత్తు నర్సయ్య, బండారి కొమురయ్య, దుర్గం పద్మ పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం తునికాకు సేకరణకు టెండర్లను ఆహ్వానించాలి

### - వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్

**సూర్య మంథని**



రాష్ట్ర ప్రభుత్వం తునికాకు సేకరణకు టెండర్లను ఆహ్వానించాలని వ్యవసాయ కార్మిక సంఘం కెవిపిఎస్ సంఘాల ఆధ్వర్యంలో మంథని అటవీ క్షేత్రాధికారి కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ రాంప్రసాద్ కి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్ మాట్లాడుతూ, అటవీ ప్రాంతాన్ని ఆనుకొని ఉన్న గ్రామాలలోని ఆది వాసులు, గిరిజనులు, దళితలు, బడుగు బలహీన వర్గాల ప్రజలకు వేసవికాలంలో రెండవ పంటగా పరిగణించబడుతున్న తునికాకు సేకరించడంలో రాష్ట్రప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని విమర్శించారు. పేద వర్గాల ప్రజానీకానికి వేసవికాలంలో ఆర్థికంగా ఊరటనిస్తున్న తునికాకు సేకరణలో రాష్ట్ర ప్రభుత్వం ఆలస్యం చేయడం సరికాదని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం సంబంధిత అధికారులు స్పందించి తునికాకు సేకరణకు టెండర్లను ఆహ్వానించి సేకరణ పనులను ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు మంథని లింగయ్య, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ప్రసాద్, కిష్టయ్యలు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటేనే చదువుపై దృష్టి

### -అందుకే వైద్యులతో ప్రత్యేక పరీక్షలు -డైరెక్టర్ మంజుల శ్రీనివాస్ రెడ్డి

**సూర్య-గోదావరిఖని:**

విద్యార్థులు ఆరోగ్యంగా ఉన్నప్పుడే చదువుపై సరిగా దృష్టి పెట్టగలుగుతారనే విషయాన్ని తాము తెలుసుకొని ప్రతి విద్యార్థికి సంబంధించిన వైద్య పరీక్షలు చేపించి ఆ విద్యార్థికి అనుగుణంగా పాఠ్యాంశాలు బోధించడం జరుగుతుందని గోదావరిఖని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యా సంస్థల డైరెక్టర్ మంజుల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఈ మేరకు శనివారం స్థానిక మార్కండేయ కాలనీలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో నిర్వహించిన స్కూల్ క్లినిక్ లో స్టూడెంట్స్ కు టీం ఆఫ్ డాక్టర్ సమక్షంలో వైద్య పరీక్షలు నిర్వహించారు. దీనికి సంబంధించిన రిపోర్ట్స్ ను విద్యార్థుల తల్లిదండ్రులకు మంజుల శ్రీనివాస్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఎలాంటి ఒత్తిడి లేకుండా ప్రశాంతంగా ఉండి పరీక్షలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఆరోగ్యంగా ఉన్నప్పుడే చదువుపై సరిగా దృష్టి పెట్టగలుగుతారని చెప్పారు. అనారోగ్యకర ఆహారాలు నీరసింపజేస్తాయని, నిద్ర, పోషకాహారం చాలా ముఖ్యమని, తల్లిదండ్రులు ఆహారం విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. సూర్యోదయం సమయంలో శరీరంపై వీలైనంత ఎక్కువగా సూర్య కిరణాలు నేరుగా పడేలా రెండు నిమిషాలు, ఐదు నిమిషాలు, ఏడు నిమిషాలు ఎంత వీలైతే అంతగా పడేలా చూసుకోవాలని, మేము బడికి వెళ్లేటపుడు పడుతుంటాయి కాదా అంటారేమో- అలా కాదు అని సూర్యోదయం సమయంలో వెలువడే కిరణాలు మాత్రమే మన శరీరంపై పడేలా చూసుకోవాలని సూచించారు. విద్యార్థులకు వ్యాయామం, క్రీడలు కూడా అవసరమని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్స్ రామకృష్ణ, సత్యనారాయణ, శైలజ, రాజిరెడ్డి, అధ్యాపకులతో పాటు పోషకులు పాల్గొన్నారు.




## ఉచిత కంప్యూటర్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే....

**సూర్య ఎలిగేడు**



ఎలిగేడు మండలకేంద్రంలో నా నేస్తం చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో అర్షనపల్లి నర్సింగరావు స్మారక ఉచిత కంప్యూటర్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించిన పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణా రావు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సేవ చేయడం డబ్బు సంపాదించినంత సులువు కాదని గొప్ప మనసు కలవారు, సమాజ నిర్మాణానికి పూనుకునే వారు మాత్రమే చేయగలరని అన్నారు. తనవంతుగా యాభై వేల విరాళాన్ని ప్రకటించారు. ఈ సంధ్బంగా నా నేస్తం గౌరవ అధ్యక్షుడు అర్షనపల్లి రాజేశ్వర్ రావు మాట్లాడుతూ నా నేస్తం ట్రస్టు బాధ్యునిగా తమ నాన్నపేరు మీద కంప్యూటర్ శిక్షణ కేంద్రం ఏర్పాటు చేయడం ఎంతో సంతృప్తి నిచ్చిందని అన్నారు. ఈ సందర్భంగా నా నేస్తం చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు ఎమ్మెల్యే విజయరమణా రావు ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్షులు కట్ల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి వీరగొని లక్ష్మీనారాయణ గౌడ్, ట్రస్ట్ పూర్వ అధ్యక్షులు పెంట శ్రీనివాస్, ట్రస్ట్ సభ్యులు వెంగల్ దాస్ అశోక్, భూసారపు శ్రీనివాస్, రంగు రాములు, వీరస్వామి, మల్లారెడ్డి, సత్యం, రమేష్, శ్రీనివాస్, ఎలిగేడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సామ రాజేశ్వర్ రెడ్డి, కొండా తిరుపతి గౌడ్, నా నేస్తం చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు, మాజీ సర్పంచ్ లు, ఎంపీటీసీలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎలిగేడు లో జిల్లా పంచాయతీ అధికారి పర్యటన

**సూర్య ఎలిగేడు**



పెద్దపల్లి జిల్లాఎలిగేడు మండలంలో జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య పర్యటించి సిగ్రిగేషన్ షెడ్ లలో కంపస్ట్ తయారు విధానం, వాడకం గ్రామంలో పైప్ లైన్ లికేజీ పనులను, పారిశుద్ధ పనులను, నర్సరి ని సందర్శించి పరిశీలించారు. అనంతరం ఎలిగేడు గ్రామ పంచాయతీ లో ఏలిగేడు, జులపల్లి పంచాయతీ కార్యదర్శుల, ఈ -పంచాయతీ ఆపరేటర్ లతో సమావేశం నిర్వహించారు. ఇంటి పన్నులు వంద శాతం వసూలు పూర్తి ఆన్లైన్ చేయాలని, పారిశుద్ధ్యం పై ప్రత్యేక దృష్టి పెట్టాలని, రాబోయే వేసవి కాలం దృష్ట్యా మంచి నీటి సమస్యలు ఉండకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, గ్రామాలలో ఏమైనా పైప్ లైన్ లికేజీ సమస్యలు ఇతర సమస్యలు ఉంటే త్వరిత్తగా గుర్తించి పనులు పూర్తి చేయాలని, కంపోస్ట్ షెడ్ లలో సేంద్రియ ఎరవుల తయారు చేయాలని, గ్రామ పంచాయతీ ల ఆడిట్ కి సంబంధించినవి పూర్తి చేయాలని, గ్రామ పంచాయతీ రికార్డులు అన్ని ఎప్పటికప్పుడు పూర్తిగా అప్డేట్ చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో ఎంపీ డీవో, ఎంపీవో లు, పంచాయతీ కార్యదర్శులు, ఈ పంచాయతీ ఆపరేటర్ లు పాల్గొన్నారు.

## ప్రభుత్వం ఎన్నికల్లో కార్మికులకు, ప్రజలకు ఇచ్చిన హామీల అమలు చేయండి

### - సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి ఈ.నరేష్

**సూర్య, సెంటినరీ కాలనీ**




తెలంగాణ రాష్ట్రంలో 14 నెలల కిందట అధికారంలోకి రావడం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికులకు, ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడంతో హామీల అమలుకై సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ ఈ నెల 20న చలో హైదరాబాద్ కార్యక్రమానికి పిలుపునివ్వడం జరిగిందని సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి ఈ.నరేష్ తెలిపారు. ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ ఆర్జీ-2 డివిజన్ లో వివిధ డిపార్ట్మెంట్ల కాంట్రాక్టు సెక్షన్లలో ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ ప్రచార కార్యక్రమాన్ని ఉద్దేశించి సీపీఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి ఈ.నరేష్ ప్రసంగించారు. 420 హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఒక బస్సు ఫ్రీ పథకం తప్పితే మిగతా ఏ ఒక్కటీ అమలు చేయలేదని కార్మికులకు ఇచ్చిన హామీలను నట్టేట ముంచిందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలుకై ఈ నెల 20న కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రధానంగా కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేస్తామని సమాన పనికి సమాన వేతనం ఇస్తామని, ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇస్తామని, స్థలాలు లేని వారికి ఇంటి స్థలం ఇస్తామని ఇచ్చిన హామీని విస్మరించాయని వారు గుర్తు చేశారు. ఈ సమస్యల పరిష్కారం కై ఈ నెల 20న చలో హైదరాబాద్ కార్యక్రమానికి కార్మికులంతా కదిలి రావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టీయూ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఆకుల వెంకన్న, సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ మంథని డివిజన్ కార్యదర్శి బి. అశోక్, ఐఎఫ్టీయూ నాయకులు ఇరుగురాళ్ల గట్టయ్య ,రాజు, జి.రాము, ఇరుగురాళ్ల నరసయ్య ,గుడిసెల రాయమల్లు, దేశాయి నాయక్, వనమాల, నాగరాజు, సుగుణ, రవి, విజయలక్ష్మి, డి.పద్మ, నీలమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# పవర్లూమ్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

**సూర్య సిరిసిల్ల టౌన్**

సిరిసిల్లలో పవర్లూమ్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై తెలంగాణ పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో శాంతి నగర్ ఏరియాలో పనిచేస్తున్న పవర్లూమ్ కార్మికుల సమావేశం శాంతినగర్ పద్మశాలి సంఘ భవనం ఆవరణలో నిర్వహించారు. ఈ సమావేశంలో 2023 యారన్ సబ్సిడీ,కూలీ పెంపు,వర్కర్ టు ఓనర్ ఇతర సమస్యలపై చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మూషం రమేష్ మాట్లాడుతూ సిరిసిల్లలో గత సంవత్సర కాలంగా సరియైన ఉపాధి లేక కార్మికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఈ సంవత్సర కాలంలో దాదాపు 15 మంది పవర్లూమ్,అనుబంధ రంగాల కార్మికులు



ఆత్మహత్య చేసుకుని చనిపోయారని, ప్రభుత్వం కార్మికులకు ఉపాధి కల్పించి మెరుగైన వేతనాలు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని, కార్మికులు పెద్ద ఎత్తున పోరాటం చేసిన ఫలితంగా ప్రభుత్వం స్పందించి బతుకమ్మ చీరల స్థానంలో మహిళా పొదుపు సంఘాల మహిళల కు చీరల ఆర్డర్ ను ఇవ్వడం జరిగిందన్నారు. ఈ చీరలకు సంబంధించి పవర్లూమ్ కార్మికులకు రోజుకు కనీసం 1000 /-రూపాయల వేతనం వచ్చే విధంగా కూలీ నిర్ణయించాలని,పాలిస్టర్ వస్త్రానికి కూలి ఒప్పంద గడువు ముగిసిన యజమానులు కూలీ పెంచడం లేదని,2023 సంవత్సరం 10% యారన్ సబ్సిడీ అందించడంలో,వర్కర్ టూ ఓనర్ పథకాన్ని అమలు చేయడంలో అధికారులు తీవ్రంగా కాలయాపన చేస్తున్నారన్నారని మండిపడ్డారు. పవర్లూమ్ కార్మికుల డిమాండ్లను పరిష్కరించకుంటే ఫిబ్రవరి 17 తర్వాత సమ్మెకు వెళ్తామని సమ్మె సన్నాహకంలో భాగంగానే సిరిసిల్ల పట్టణంలోని పవర్లూమ్ కార్మికులను సంఘటితం చేయడం కోసం సమావేశాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నా రు. ఈ సమావేశంలో సిఐటియు శాంతినగర్ ఏరియా నూతన కమిటీని 14 మందితో ఎన్నుకోవడం జరిగిందన్నారు.

# వంట గ్యాస్ ప్రమాదాలు జరగకుండా చూసుకోవాలి

**- తెలంగాణ ఎల్పీజీ డీలర్ల సంఘం అధికార ప్రతినిధి పివి మదన్ మోహన్**

**సూర్య, హుజురాబాద్**

వంటగ్యాస్ ప్రమాదాల నివారణకు గ్యాస్ వాడకందారులు మరింత అవగాహన కలిగివుండాలని తెలంగాణ ఎల్పీజీ డీలర్ల సంఘం అధికార ప్రతినిధి, అంబుజా గ్యాస్ ఏజన్సీస్ అధినేత పివి మదన్ మోహన్ కోరారు. శనివారం హుజురాబాద్ పట్టణ శివారులోని కేసి క్యాంప్ మైనారిటీల ఆశ్రమ పాఠశాలలో " ప్రేరణ " కార్యక్రమంలో భాగంగా వంటగ్యాస్ వాడకం, జాగ్రత్తలు అనే అంశంపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తరచుగా జరిగే వంటగ్యాస్ ప్రమాదాలు కేవలం వాడకందారుల అవగాహన లోపం వల్ల జరుగుతున్నాయని అన్నారు. దైనందిన జీవితంలో ఎల్పీజి వాడకం ఒక భాగమని, వాడే విధానంలో మరింత అవగాహన అవసరమని



సూచించారు. విద్యార్థులకు గ్యాస్ వాడకంపై అవగాహన కలిగితే ఈ అంశాన్ని తమ కుటుంబీకులకు చేరవేసే అవకాశాలు ఉన్నందున ప్రేరణ ద్వారా వంటగ్యాస్ భద్రత ప్రమాదాల నివారణ కార్యక్రమాలు విద్యార్థులకు అందిస్తున్నామని ఆయన తెలిపారు. వంటగ్యాస్ రాయితీ పొందేవారు ఖచ్చితంగా ఈకేవైసి గ్యాస్ అఫీసు వద్ద లేదా ఇండియన్ ఆయిల్ సైట్ ద్వారా చేసుకోవాలని కోరారు. గ్యాస్ లీకేజి సమస్యలకు 1906 టోల్ ఫ్రీ నంబరుకు ఫిర్యాదు చేయాలని, నాణ్యత ప్రమాణాలు లేని రబ్బరు ట్యూబ్ వాడరాదని, ఐదు సంవత్సరాల కాలపరిమితి గల సురక్ష రబ్బరు ట్యూబ్ వాడాలని, దీనిపై తయారీ తేది, కాలపరిమితి తేది ముద్రించబడి వుంటుందని అన్నారు. కాలపరిమితి దాటిన రబ్బరు ట్యూబ్ స్థానంలో నూతన రబ్బరు ట్యూబ్ కొనగోలు చేసి ప్రమాద భీమాకు అర్హత పొందాలని ఆయన కోరారు. వంటగదిలో తప్పక కిచెన్ ప్లాట్ ఫామ్, సరియైన వెలుతురు, గాలి పోయేందుకు వీలుగా కిటకీలు వుండాలని, మండే వస్తువులను వంటగదిలో వుండరాదని, గ్యాస్ లీకేజి సమయంలో విద్యుత్ పరికారాలను వాడరాదని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ముఖ్య సమన్వయకర్త రాము, సమన్వయకర్త ఇమ్తియాజ్, గ్యాస్ మేనేజర్ దేవేందర్ రెడ్డి, సిబ్బంది శరత్, సాగర్, అన్వేశ్, కుమార్ పాల్గొన్నారు.

# పీ.ఎం.జే.జే.బి.వై బీమా స్కీమ్ ను సద్వినియోగం చేసుకోండి

**- చెక్కులు అందచేసిన కేడీసీసీ బ్యాంకు ఏజీఎం అలీ బేగ్**

**సూర్య, సెంటినరీ కాలనీ**

కేంద్ర ప్రభుత్వ పీ.ఎం.జే.జే.బి.వై బీమా స్కీమ్ ను సద్వినియోగం చేసుకోవాలని కరీంనగర్ జిల్లా కేంద్ర సహకార కేంద్ర బ్యాంకు(కేడీసీసీ) ఏజీఎం మీర్జా ఇంత్యజ్ అలీ బేగ్ అన్నారు. సెంటినరీ కాలనీ బ్యాంక్ లో శనివారం పీ.ఎంజేజేబీవై స్కీమ్ చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ బ్యాంకు ఖాతాదారులు అయిన ఉడుత సంతోష్, బండి రమాదేవి లు మృతి చెందగా నామినీ ల కు ఒక్కొక్కరికి రూ. రెండు లక్షల చెక్కులను ఆయన అందజేశారు. ఈ బ్యాంకు ఖాతా దారులు పి.ఎం.జే.జే.బి.వై స్కీం కింద(18-50 వయస్సు గలవారు) రూ.436/- లు చెల్లిస్తే రూ. రెండు లక్షల ఇన్సూరెన్స్( ఎలా మృతి చెందిన) వర్తిస్తుందని తెలిపారు. పీ.ఎం.ఎస్.బి.వై స్కీమ్



కింద రూ.20/-లు ఇన్సూరెన్స్ చేసుకోవాలని ఆయన కోరారు. ఈ స్కీం లో ప్రమాదంలో మృతి చెందుతే రూ. రెండు లక్షల ఇన్సూరెన్స్ వర్తిస్తుందని తెలిపారు. డిపాజిట్ల పై అత్యధిక వడ్డీ రేట్లను ఖాతాదారులు సద్వినియోగం చేసుకోగలరని ఆయన కోరారు. ఫిక్స్డ్ డిపాజిట్ల పై వస్తున్న వడ్డీ శాతం గురించి ఆయన వివరించారు. సీనియర్ సిటిజన్లకు 8.10 శాతం, నార్మల్ వాళ్లకు 7.6 శాతం వడ్డీ బ్యాంకు కల్పిస్తున్నట్లు తెలియ చేశారు. బ్యాంకులో లాకర్ సౌకర్యం, బంగారు ఆభరణాలు పై రూ.5300/- గ్రాముకు రుణంను, గృహనిర్మాణ రుణం, కొనుగోలు కొరకు రుణం, విద్యా రుణాలు, వ్యవసాయ ఋణములు, వ్యవసాయేతర ఋణములు ఈ బ్యాంకు ద్వారా ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. ఖాతాదారులందరూ ఫోన్-పే,గూగుల్-పే, కేడిసిసి అప్లికేషన్ సద్వినియోగం చేసుకోగలరని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ మేనేజర్ ఎల్. గాంధీ నాయక్, బ్యాంకు సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.మరిన్ని వివరాలు కొరకు మేనేజర్ 9121014924 కి కాల్ చేయాలని ఆయన కోరారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

**సూర్య - మానకొండూర్ :**

మానకొండూర్ మండలం మద్దికుంట గ్రామానికి చెందిన నల్లగొండ అఖిల ఇటీవల అనారోగ్యంతో మరణించారు. కాగా శనివారం అఖిల మిత్ర బృందం పదవతరగతి 2017-18 బ్యాచ్ మిత్రులందరు కలిసి అఖిల కుటుంబానికి రూ 40,000/- రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించారు. తన ఆత్మకు శాంతి చేకూరాలని స్నేహితులందరూ ఆమె చిత్రపటానికి పూలమా వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మిత్రులు బుర్ర అఖిల, బొమ్మ సృజన ,పావని,రాజ్ కుమార్ , వైదిక్,వరప్రసాద్,గజ్జల మనోహర్,ఆరేల్లి మనోహర్ , అరుణ్ కుమార్ ,పవన్ కుమార్,పుదరి రతన్,ఆదిత్య ,కన్నం అజయ్,నాయకులు కత్తి ప్రభాకర్ గౌడ్,బుర్ర



శ్రీధర్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## అల్ఫోర్స్ నరేందర్ రెడ్డికి TSCSTUS సంపూర్ణ మద్దతు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్, నిజామాబాద్, మెదక్, అదిలాబాద్ పట్టభద్రుల ఎం.ఎల్.సి గా పోటీ చేస్తున్న అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత వుట్కూరి నరేందర్ రెడ్డికి సంపూర్ణ మద్దతు ఇస్తామని తెలంగాణ ఎస్.సి, ఎస్.టి ఉపాధ్యాయ సంఘం తెలియజేసింది. తెలంగాణ ఎస్.సి, ఎస్.టి, ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బానోతు కిషన్ నాయక్ మాట్లాడుతూ శ్రీ నరేందర్ రెడ్డి గారు రాష్ట్రంలో ఉన్న %బాజ, బా% బ్యాక్ లాగ్ పోస్టులను వారి జనాభా ఆధారంగా %బాజ% లకు 18 శాతం రిజర్వేషన్ పెంపునకు కృషి చేసి భర్తీ చేయిస్తానని, %బా% లకు 10 శాతం ఉండేటట్లు బ్యాక్ లాగ్ పోస్టులు భర్తీ చేయిస్తానని, %బాజ, బా% నిరుద్యోగ యువకులకు వారి అర్హతలకు అనుగుణంగా ప్రతి పాత జిల్లా కేంద్రాలలో శిక్షణా కేంద్రాలను ఏర్పాటు చేసి ఉద్యోగాలు వచ్చేవరకు ప్రభుత్వమే బాధ్యత తీసుకునేటట్లు కృషిచేస్తానని ఇచ్చిన హామి మేరకు వారికి సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నాం అన్నారు.కావున ఎస్.సి, ఎస్.టి వర్గాల ఉద్యోగులు, పట్టభద్రులు వుట్కూరి నరేందర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకోవడానికి శక్తి వంచన లేకుంగా కృషి చేయాలని నిర్ణయించుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఎస్.సి, ఎస్.టి ఉపాధ్యాయ సంఘం సభ్యులు జి. శంకర్, బి. రాజు పాల్గొన్నారు.

## తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ కు సన్మానం

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం కలవచర్ల గ్రామంలోని తెలంగాణ గ్రామీణ బ్యాంకు లో రెండు సంవత్సరాల పాటు పనిచేసిన మేనేజర్ కార్తీక్ చౌదరి పంజాబ్ కు బదిలీ అవ్వడం జరిగింది. మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణారెడ్డి ఆధ్వర్యంలో మేనేజర్ కార్తీక్ చౌదరిని శాలువాతో సన్మానించడం జరిగింది. అనంతరం మాట్లాడుతూ ఇన్ని రోజులు కలవచర్ల గ్రామంలో రైతులకు ,మహిళా సంఘాలకు ,ఇతర ప్రజలకు అందుబాటులో ఉంటూ , సహకరించిన మేనేజర్ కార్తీక్ చౌదరి గారికి కృతజ్ఞతలు తెలుపుతూ, గ్రామ ప్రజలు ఎల్లప్పుడూ గుర్తుపెట్టుకుంటారని, ఉద్యోగంలో బదిలీలు సాధారణమైనప్పటికీ వెళ్లిన చోట ప్రజల మన్నలను పొందడం గర్వకారణం, బదిలీపై వెళ్తున్న మీరు అక్కడ కూడా మంచి పేరు తెచ్చుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కలవచర్ల మాజీ ఉపసర్పంచ్ వేము కనకయ్య, బ్యాంకు సిబ్బంది బీఎం క్రాంతి, క్యాషియర్ శ్రీనివాస్, క్రాంతి,శేషు, ఇతరులు పాల్గొన్నారు.

## 17న లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

**-పేదవారి కోసం రూ.220/-లకే ఉచిత కంటి ఆపరేషన్**

**సూర్య, సెంటినరీ కాలనీ 06 :**

లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటనరీ కాలనీ రేకుర్తి కంటి ఆసుపత్రి కరీంనగర్ వారి సంయుక్త ఆధ్వర్యంలో మాజీ జెడ్పిటిసి, క్లబ్ డైరెక్టర్ గంట వెంకట రమణారెడ్డి, ప్రకృతి వైద్య నిపుణురాలు, క్లబ్ డైరెక్టర్ డాక్టర్ శరణ్య మారుతి యాదవ్ సహకారంతో ఈ నెల 17వ తేదిన కలవచర్ల గ్రామ పరిధిలోని గోకుల్ నగర్ హెచ్ పి పెట్రోల్ బంక్ ఎదురుగా యాదవ్ సంఘ భవనం నందు ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ వైద్య శిబిరంలో కంటి చూపులో లోపాలున్న వారికి డాక్టర్లచే పరీక్ష చేయించి వారిలో మోతె బిందు (కంటిలో శుక్లాలు) ఉన్న వారిని గుర్తించి ఆపరేషన్ అవసరమైన వారిని వెంటనే రేకుర్తి కంటి ఆసుపత్రికి ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తూ కరీంనగర్ తీసుకెళ్లి రేకుర్తి కంటి ఆసుపత్రిలో ఉచితంగా ఆపరేషన్ చేయించబడునని తెలిపారు. అలాగే ఆసుపత్రి నందు భోజనం, వసతి, కంటి అద్దాలు, మందులు ఉచితంగా ఇవ్వబడునని తెలిపారు. కావున రామగిరి మండల ప్రాంత ప్రజలు ఇట్టి అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరుతూ కంటి ఆపరేషన్ కి వచ్చి వారు తమ వెంట ఆధార్ కార్డు, తెల్ల రేషన్ కార్డు ,మొబైల్ ఫోన్, బ్లాంకెట్ వెంట తీసుకొని రావాలని, రక్త పరీక్షల నిమిత్తం రూ.220/- తెచ్చుకోగలరని కోరారు. మరిన్ని వివరాలకు గంట వెంకటరమణారెడ్డి 9849655990, డాక్టర్ శరణ్య మారుతి యాదవ్ 9014255745 లను సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు మొలుమురి శ్రీనివాస్, సభ్యులు తీగల శ్రీధర్ ,మేకల మారుతి యాదవ్ పాల్గొన్నారు.

